మన సమగ్ర
ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

రాజన్న సిరిసిల్ల | శనివారం | 02.05.2026 | సంపుటి : 01 | సంచిక : 116 | పేజీలు : 12 | వెల : 2/-
RAJANNA SIRICILLA | SATURDAY | 02.05.2026 | Volume : 01 | Issue : 116 | Pages : 12 | Cost : 2/-

హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్

తాగునీటి సమస్య రాకుండా చూడాలి

చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్ల సరఫరా

ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగితే 15 రోజుల్లో నివేదికలు

హీట్ వేవ్‌పై 20 విభాగాలతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్,మే1 :
రాష్ట్రంలో పెరుగుతున్న ఎండలు, వడగాలుల నుంచి ప్రజలను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆమేరకు సంబంధిత శాఖలు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది -2026లో ఎండలు , వడగాలులు అధికంగా వీచే అవకాశం ఉందని, జూన్ 15 వరకు కూడా అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని **మిగతాది 2లో...**

జూన్2 నాటికి జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం

న్యాయపరమైన చిక్కుల్లేకుండా ఇళ్లస్థలాలు
ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్‌తో పాటే అందరికీ స్థలాలు
ఫ్యూచర్‌సిటీలో ఇవ్వడానికి సిఎంఅంగీకారం
జర్నలిస్ట్ సంఘాలతో మంత్రి పొంగులేటి

హైదరాబాద్,మే1:
అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీ, చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.
మిగతాది 2లో...

భగ్గుమన్న కమర్షియల్ సిలిండర్

19 కిలోల సిలిండర్‌పై రూ.993 పెంపు

హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై తీవ్ర భారం

న్యూఢిల్లీ,మే1:
పశ్చిమాసియా ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ పరిణామాల ప్రభావం భారత్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. ఇందనం సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. చమురు నౌకలను దిగ్బంధించారు. ఈ క్రమంలో కొరత అనివార్యంగా మారింది. ఈ క్రమంలో ముఖ్యంగా వాణిజ్య అవసరాల కోసం ఉపయోగించే 19 కిలోల ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెరిగింది. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు, **మిగతాది 2లో...**

నారా లోకేష్ పై పవన్ కల్యాణ్ ప్రశంసలు

పదో తరగతి ఉత్తీర్ణులకు
శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్

విజయవాడ,మే1:
ఏపీలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.**మిగతాది 2లో...**

నేర నియంత్రణలో ఆధునిక టెక్నాలజీ వినియోగం

నేరగాళ్ల టెక్నాలజీ సవాల్‌గా మారింది
దేశంలో పటిష్టంగా తెలంగాణ పోలీసింగ్
డ్రగ్స్ నియంతరణకు మరింత కఠన చర్యలు
డిజిపిగా సివి ఆనంద్ ప్రమాణస్వీకారం

హైదరాబాద్,మే1 :
తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. డీజీపీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు పోలీసు ఉన్నతాధికారులు సాదరంగా స్వాగతం పలికారు. కార్యాలయ ఆవరణలో పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పండితులు వేద ఆశీర్వచనాలతో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పదవీ **మిగతాది 2లో...**

పెండింగ్ చలాన్లపై కొర్టు ధిక్కరణ

పోలీస్ అధికారులకు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్,మే1:
ట్రాఫిక్ పెండింగ్ చలాన్ల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కోర్టుధిక్కరణ కింద డీజీపీ సీవీ ఆనంద్, మాజీ డీజీపీ శివధర్ రెడ్డి, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్‌కు హైకోర్టు నోటీసులు **మిగతాది 2లో...**

శ్రీశైలం దేవస్థానంలోని మల్లమ్మ జయంతి 3లో

స్కిల్ సెంటర్లుగా లేబర్ అడ్డాలు

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రానికి పూర్వ వైభవం

విద్యుత్ చార్జీలు పెంచలేదు..ఇకముందు పెంచబోం

కృష్ణా జిల్లా పమిడిముక్కలలో 'పేదల సేవ'లో సిఎం బాబు

విజయవాడ,మే1: రాష్ట్రాభివృద్ధి కోసం రాత్రిపగలు కష్టపడుతున్నామని, పేదల రుణం తీర్చుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజల సంతోషాన్ని చూసి.. కష్టాన్ని మరిచిపోతున్నట్లు చెప్పారు. కృష్ణా జిల్లా పమిడిముక్కలలో నిర్వహించిన 'పేదల సేవ' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని, ఏపీకి పూర్వవైభవం తీసుకొస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. **మిగతాది 2లో...**

ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం

ఆగివున్న లారీని వేగంగా ఢీకొన్న కారు
ఆరుగురు అక్కడిక్కడే మృతి.
.మరొకరి పరిస్థితి విషయం
మృతులంతా యాదగిరిగుట్ట వెళ్లి వస్తుండగా ప్రమాదం

హైదరాబాద్,మే1:
శంషాబాద్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. 2లో...

రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

సిగాచిలో 60 మంది చనిపోతే దిక్కులేకుండా పోయింది

120మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారు

మరో రెండేళ్లు ఆగితే మళ్లీ అధికారం బిఆర్ఎస్ పార్టీదే

మేడు ఉత్సవాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,మే1 :
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సరైన పని దినాలు, వసతులు కల్పించక ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు.సఫాయిల శ్రమను.. సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక **మిగతాది 2లో...**

రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

సర్కార్ నడుస్తోంది. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ బాధితులయ్యారు. మంత్రుల జీతాల్లో కోత వేసి ఇస్తామనడానికి వాళ్లు వరద బాధితులా అని అన్నారు. రాష్ట్రంలో 120 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదు. రెండేళ్లు భరించండి.. కేసీఆర్ వచ్చి కార్మికులకు మేలు చేస్తారని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు చేతినిండా పని కల్పించి ఆదుకున్నదని, నగరంలో రోడ్లు, వంతెనల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. కోవిడ్ సమయంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు కార్మికులకు ఉచిత రైళ్లను కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి వల్ల, అసమర్థత వల్ల ఎస్ఎల్బీసీ కుప్పకూలిపోయి చనిపోయిన కార్మికులను అప్పగించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా సిగాచీ పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగి 60 మంది సజీవదహనం అయితే పట్టించుకున్న నాథులే లేరని దుయ్యబట్టారు. కోటి రూపాయల నష్ట పరిహారం

ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. నగరంలో వలసవచ్చి నివాసమేర్పచుకున్న కార్మికుల ఇళ్లను హైడ్రా పేరిట కూల్చి రోడ్డుపాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు, ఎగవేతలు, పేల్చివేతలు మాత్రమే జరుగుతున్నవని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, ఎన్నికలకు ముందు దాన,వీర, శూర కర్ణ. ఎన్నికల తరువాత కుంబకర్ణ పాత్రను పోషిస్తున్నాడని దుయ్యబట్టారు. కొవిడ్ సమయంలో అందరూ ఇళ్లలో ఉంటే.. తాము రోడ్లు, వంతెనలు పూర్తి చేశామన్నారు. ' తెలంగాణ అంటే ప్రేమ ఉంది కాబట్టే.. లాక్‌డౌన్‌లో రోడ్లు, వంతెనలు నిర్మించాం. లాక్‌డౌన్ సమయంలో రాష్ట్రంలోని కార్మికులు స్వస్థలాలకు బయల్దేరారు. అభివృద్ధి కార్యక్రమాలు ఆగకూడదనే ఉద్దేశంతో లేబర్ క్యాంపులకు వెళ్లి కార్మికులకు దండం పెట్టి.. రోడ్లు నిర్మించాం అన్నారు. దేశ చరిత్రలో ఎన్నడు పెంచనంతగా వాణిజ్య సిలిండర్ల మీద రూ.993 పెంచిన ఘనత కేంద్రంలోని నరేంద్ర మోదీ దేనని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలు అయిపోగానే గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచడం మోదీకి అలవాటేనని అన్నారు. ఒక్క సిలిండర్ మీద దాదాపు రూ.1000 పెంచి సామాన్యులకు, హోటళ్లలో పని చేసే కార్మికులకు మోదీ మేడే కానుక ఇచ్చాడని దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో నిన్నటి వరకు ఒక సిలిండర్ ధర రూ. 2,321 ల నుంచి రూ.3,315 పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హోటళ్లు, మెస్‌ల మీద ఆధారపడి చదువుకునే యువతకు, ఉద్యోగాలు చేసుకునే వారికి ఈ ధరల పెంపు వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. తక్షణమే పెంచి ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

నేర నియంత్రణలో ఆధునిక టెక్నాలజీ వినియోగం

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతల కోసం అహర్నిశలూ శ్రమిస్తానని చెప్పారు. కొత్త టెక్నాలజీని మరింతగా వాడుకుంటూ సమర్థంగా పని చేస్తామన్నారు. నేరాల దర్యాప్తులో తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఉత్తమ పని తీరు కనబరిచారు. మారుతున్న పరిస్థితుల్లాగే నేరాలు జరుగుతున్న విధానం కూడా మారింది. నేరగాళ్లు సైతం కొత్త కొత్త టెక్నాలజీని అనుసరిస్తూ నేరాలు చేస్తున్నారు. ఇది పోలీసులకు సవాలుగా మారింది. ఎన్ని కేసులు పెట్టినా.. డ్రగ్స్ ముఠాలు కూడా విస్తరిస్తున్నాయి. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ పోలీసుబృందం బాగా కృషి చేస్తోంది. శాంతిభద్రతల సమస్య రాకముందే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ చివరి దశకు చేరుకుందని సీవీ ఆనంద్ అన్నారు. ఈ కేసును ప్రస్తుతం సిట్ విచారిస్తోంది. గతంలో హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడే.. ఈ కేసు గురించి నాకు తెలుసు. త్వరలో ఈ కేసును సమీక్షించి తుది ఛార్జిషీట్ ఫైల్ చేస్తామని ఆయన పేర్కొన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర డీజీపీగా నియమించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సీవీ ఆనంద్ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చడం కోసం పూర్తిస్థాయిలో అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ పోలీస్ దేశంలోనే నంబర్ వన్ పోలీస్‌గా గుర్తింపు పొందిందని.. బ్రాండ్ ఇమేజ్ సాధించిందని అన్నారు. శాంతి భద్రతలు కాపాడటం, నేర నియంత్రణ, నేర దర్యాప్తులో తెలంగాణ పోలీసులు సమర్థవంతంగా పని చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. శాంతి భద్రతలు కాపాడటంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని డీజీపీ సూచించారు. కేసుల దర్యాప్తులో టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీస్ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని డీజీపీ తెలిపారు. గతంలో కంటే ఇప్పుడు నేరాల్లో మార్పులు వచ్చాయని, ప్రస్తుతం సైబర్ నేరాలు భారీగా పెరిగాయన్నారు. సైబర్ నేరాలను అదుపు చేయడంలో జిల్లా ఎస్పీల పాత్ర కీలకంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ సమస్య ఇప్పుడు సమాజంలో విస్తరించిందని.. దాన్ని అరికట్టడం కోసం ఈగిల్, నార్కోటిక్స్ సెల్‌లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలనకు టాప్ ప్రయారిటీ ఇస్తామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరోను ఏర్పాటు చేయబోతున్నట్లు సీవీ ఆనంద్ ప్రకటించారు. మహిళల సేఫ్టీ, చైల్డ్ ట్రాఫికింగ్ వంటి సమస్యలు వ్యవస్థీకృత నేరాలుగా మారాయని.. వీటిపై ప్రత్యేక దృష్టి పెడతామని డీజీపీ తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల వచ్చే ప్రమాదాలపై కూడా పోలీసు శాఖ మరింత దృష్టి సారిస్తుందన్నారు. తెలంగాణ పోలీస్ శాఖలో పునర్వ్యవస్థీకరణ చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. నక్సలైట్ల నిర్మూలన కోసం ఏర్పాటైన గ్రేహౌండ్స్, సరైన విధంగా పోలీస్ శాఖలో వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ శాఖలో ఉన్న ఖాళీలపై త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని.. రిక్రూట్‌మెంట్, ట్రైనింగ్‌లో మార్పులు తీసుకొస్తామని డీజీపీ తెలిపారు. పోలీస్ శాఖలో అధికారులు.. సంప్రదాయాలు, మర్యాదలు మరచిపోతున్నారని సీవీ ఆనంద్ అన్నారు. వాటిని గుర్తు చేసి, అధికారులు సమన్వయంతో పని చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నేర దర్యాప్తులో సీసీ కెమెరాలపై మాత్రమే ఆధారపడటం సరికాదని.. సీన్ ఆఫ్ అఫెన్స్‌లో దొరికిన ఆధారాలతోనే కేసులను ఛేదించే పాత పద్ధతులను మళ్లీ తీసుకొస్తామని స్పష్టం చేశారు. గోవధపై పోలీసులే చర్యలు తీసుకుంటారని, ప్రైవేటు వ్యక్తులు రోడ్లపైకి రావొద్దని సీవీ ఆనంద్ హెచ్చరించారు. 1991 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్.. 2013 నుంచి 2016 వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ విధులు నిర్వర్తించారు. 2017లో అదనపు డీజీపీగా పదోన్నతి పొందారు. 2021 డిసెంబర్ 24న హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమితులైన ఆయన.. 2023 ఆగస్టు 7న డీజీగా పదోన్నతి పొందారు. 2024 సెప్టెంబర్ 7న రెండోసారి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. 2025 సెప్టెంబర్ 27 నుంచి హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆయన 2028జూన్ వరకు డీజీపీగా కొనసాగనున్నారు.

హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్

(మొదటి పేజీ తరువాయి)

, ఐఎండి హెచ్చరికల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలపై 20 సంబంధిత శాఖలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ, ఇండియన్ మెట్రాలాజికల్ శాఖ కలిసి సమగ్ర తెలంగాణ స్టేట్ హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్ -2026 ను రూపొందించాయని ఈ సందర్భంగా హీట్ వేవ్ యాక్షన్ ఎ÷-లాన్ -2026ను మంత్రిగారు విడుదల చేశారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఈ 45 రోజుల్లో రాష్ట్రంలో గ్రామీణ పట్టణప్రాంతాల్లో ఎక్కడకూడా త్రాగునీటి కొరత రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా మోటార్లు కాలిపోతే 24 గంటల్లో మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాకు ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో డిమాండ్‌కు అనుగుణంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామని రోజుకు 14 గంటలు ఫిల్లింగ్ చేసి 15వేల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. అన్నిశాఖలు ముఖ్యంగా పంచాయితీ రాజ్, మున్సిపల్ ,హెల్త్ సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవడానికి వీలుగా 15 రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదికలను పంపించాలని అధికారులను ఆదేశించారు. వడగాలుల ప్రభావం సామాన్యప్రజలపై పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అయినా కూడా అనుకోని పరిస్థితులలో ఎవరైనా చనిపోతే మానవతా దృక్పథంతో వ్యవహరించి తక్షణం ఎక్స్ గ్రేషియో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో నల్గొండ మంచిర్యాల సూర్యాపేట పెద్దపిల్లి జగిత్యాల ఖమ్మం వరంగల్ కరీంనగర్ మహబూబాబాద్ జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంటుందని ఈ జిల్లాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు చెరువులు, కుంటల వద్దకు వెళ్లి ఆడుకుంటూ ప్రమాదాలకు గురౌతున్నారని అందువల్ల ఆయా ప్రాంతాలలో ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, పోలీస్ , రెవెన్యూ విభాగాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎండలకు సంబంధించిన సమాచారం, అధిక ఉష్ణోగ్రతల వేళ ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు, కూల్ వార్డుల ఏర్పాటు, ఆసుపత్రులలో ్ఞర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహణ వంటి అంశాలపై చర్యలు చేపట్టాలని ప్రజా ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులలో ఓఆర్ఎస్ ప్యాకట్లను అందుబాటులో ఉంచాలని అదేవిధంగా వేడి ప్రదేశాలలో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్ధతి అవలంభించేలా పరిశ్రమలకు సూచించాలన్నారు. బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్ధనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో అవసరమైన షెల్టర్లు, త్రాగునీరు, వేసవిలో తీసుకోవాల్సిన
జాగ్రత్తలపై పబ్లిక్ అడ్రస్ సిస్టమ్,ఎల్ ఇ డి స్క్రీన్ల ద్వారా ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థలు, మున్సిపాల్టీలు ముందుజాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

జూన్2 నాటికి జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే పలు సందర్భాలలో ఇచ్చిన హామీల మేరకు అందరి అభిప్రాయాలను సేకరించి వచ్చేనెల 2వ తేదీనాటికి ఒక కొలిక్కి తీసుకువస్తామని వెల్లడించారు. శుక్రవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్, జర్నలిస్ట్ హౌసింగ్, డెక్కన్ జర్నలిస్ట్ , తెలంగాణ హౌసింగ్ సొసైటీలతో మంత్రి సమావేశం నిర్వహించారు.హైదరాబాద్ కేంద్రంగా ఉన్న జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలు ఎప్పుడు ఏర్పాటయ్యాయి, అందులో సభ్యుల సంఖ్య, సభ్యత్వానికి అర్హతలు, ఇతర అన్ని అంశాలపై మంత్రిగారు సొసైటీ సభ్యులు అడిగి తెలుసు కున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ మినహా మిగిలిన మూడు సొసైటీలలో సుమారు 2,424 మంది అర్హులైన జర్నలిస్టులు ఉన్నట్లు ప్రాధమికంగా గుర్తించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జర్నలిస్టులు అందరూ ఒకేతాటిపై ఉంటే సమస్యల పరిష్కారం సులువు అవుతుందని, అన్ని సొసైటీలు కలిపి ఒకే వేదికపైకి వచ్చి జేఏసీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జర్నలిస్టు సంఘాలలో సభ్యులు కాని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు ఇస్తామని చెబుతూ ఎలాంటి విమర్శలకు, అనుమానాల కు తావు లేకుండా ఇళ్ల స్థలాల మంజూరు జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని, ఇప్పుడు కూడా ప్రజా ప్రభుత్వం వచ్చాక 18 ఏళ్లుగా పరిష్కారం కాని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఇళ్ల సమస్యను కొలిక్కి తీసుకువచ్చి రవీంద్ర భారతిలో జర్నలిస్టుల కుటుంబాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూమి అప్పగించినప్పటికీ న్యాయవివాదాల కారణంగా సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని గుర్తు చేశారు. జర్నలిస్ట్ ల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొని జూన్ 2వ తేదీ నాటికి కొలిక్కి తీసుకువస్తామని తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూల దృక్పథంతో ఉన్నారని ఫ్యూచర్ సిటీలో ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్ తో పాటే హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారికి సూచన ప్రాయంగా వెల్లడించి సొసైటీలో ఒక తీర్మానం చేసి ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. 18 సంవత్సరాల క్రితమే ఇంటి స్థలాల కోసం ప్రతిసభ్యుడు రెండు లక్షల రూపాయిల చొప్పున చెల్లించారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఇళ్ల స్థలాల కేటాయింపులో తమ సొసైటీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా సభ్యులు మంత్రిని కోరారు. సమావేశంలో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ జి. ముకుంద రెడ్డి, సిపీఆర్‌వో మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

భగ్గుమన్న కమర్షియల్ సిలిండర్

(మొదటి పేజీ తరువాయి)

ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బేకరీలు వంటి వ్యాపారాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా రూ.993 పెంచింది. ఈ పెంపుతో హైదరాబాద్‌లో కమర్షియల్ సిలిండర్ రేటు రూ.3,315కు చేరింది. ఢిల్లీలో 19 కిలోల సిలిండర్ ధర రూ.3,071కి చేరుకుంది. ఢిల్లీలో వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర గతంలో రూ. 2,078.50 ఉండేది. అదేవిధంగా, ముంబైలో వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.2,031 నుంచి రూ. 3,024కు పెరిగింది. ఇక 5 కిలోల సిలిండర్ ధర రూ.914.50కి పెరిగింది. ముఖ్యంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రారంభమైన ఫిబ్రవరి 28 నుంచి 19 కేజీల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరలను మూడుసార్లు పెంచింది కేంద్రం. మొదట మార్చిలో రూ.144 పెరగగా, ఏప్రిల్ 1న దాదాపు రూ.200 మేర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు పెరగడం, సరఫరా ఇబ్బందులు, పశ్చిమాసియా ప్రాంతంలో యుద్ధ పరిస్థితులు వంటి అంశాలు ఈ పెంపునకు ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. వాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెరిగినా.. గృహ వినియోగానికి ఉపయోగించే ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులు లేవని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో సాధారణ ప్రజలకు కొంత ఊరట లభించింది. గృహ వినియోగ సిలిండర్ ధరలను స్థిరంగా ఉంచడం ద్వారా ప్రజలపై ఆర్థిక భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇదిలా ఉండగా.. పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలు కూడా యథాతథంగా ఉన్నాయి. మరోవైపు, విమానయాన రంగానికి పెద్ద ఊరటనిస్తూ దేశీయ విమానయాన సంస్థలకు ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరల్లోనూ కేంద్రం ఎలాంటి మార్పులు చేయలేదు.

ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

లారీ వెనుక భాగంలో కారు ఇరుక్కుపోయి, నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకోగానే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. లారీ వెనుక భాగంలో ఇరుక్కుపోయిన కారును యంత్రాల సహాయంతో బయటకు తీసారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ 16వ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన కారు నెంబర్ ఆధారంగా వివరాలు సేకరిస్తున్నామని పోలీసులు వెల్లడించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యాదగిరిగుట్ట వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు వివరించారు. మృతదేహాలను అతికష్టం మీద వాహనం నుంచి వెలికి తీశారు. ప్రమాద సమయంలో కారులో ఏడుగురు ఉన్నారు. అతి వేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. మృతులంతా సిరిసిల్లకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న వీరంతా యాదగిరిగుట్ట వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారు.

పెండింగ్ చలాన్లపై కొర్టు ధిక్కరణ

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చింది. పెండింగ్ చలాన్‌లు ఉంటే వాహనాలు సీజ్ చేయొద్దని ఈ ఏడాది జనవరి 20న హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఏప్రిల్ 9న మల్లికార్జున అనే వ్యక్తి బైక్‌ను పోలీసులు సీజ్ చేశారు. హైకోర్టు ఉత్తర్వులను ధిక్కరించారని ఆరోపిస్తూ కోర్టుధిక్కరణ పిటిషన్ దాఖలైంది. హోంశాఖ సెక్రటరీ, డీజీపీ, ట్రాఫిక్ అదనపు సీపీ, రవాణా శాఖ కమిషనర్‌లను ప్రతివాదులుగా పిటిషనర్ చేర్చారు. పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది విజయ్ గోపాల్.. హైకోర్టు ఉత్తర్వులను పోలీసులు అమలు చేయడం లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాహనం ఆర్సీ బుక్‌ను చూపించినా ట్రాఫిక్ పోలీసులు అంగీకరించడం లేదని న్యాయవాది తెలిపారు. ఈ క్రమంలో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే నెల 19కి హైకోర్టు వాయిదా వేసింది.

నారా లోకేష్ పై పవన్ కల్యాణ్ ప్రశంసలు

(మొదటి పేజీ తరువాయి)

గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యాశాఖలో చేపడుతున్న సంస్కరణల వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన అన్నారు.
ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం సుమారు 4 శాతం మేర మెరుగుపడిందని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ అమలు చేస్తున్న ప్రణాళికలు ప్రశంసనీయమని కొనియాడారు. మెగా పేరెంట్-టీచర్స్ మీట్, పరీక్షలకు ముందు ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళిక వంటి కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇచ్చాయని వివరించారు.
ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగిందని పవన్ పేర్కొన్నారు. గత ఏడాది 72.8 శాతంగా ఉన్న ఉత్తీర్ణత, ఈ ఏడాది 78.39 శాతానికి పెరగడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. ఈ విజయం వెనుక అవిశ్రాంతంగా కృషి చేసిన ఉపాధ్యాయులకు, విద్యాశాఖ అధికారులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

స్కిల్ సెంటర్లుగా లేబర్ అడ్డాలు

(మొదటి పేజీ తరువాయి)

పింఛన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. పింఛన్ల పంపిణీని భారంగా భావించట్లేదు.. బాధ్యతగా భావిస్తున్నామని చంద్రబాబు అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వట్లేదు. కార్మికుల కోసం లేబర్ అడ్డా నిర్మాణాలు చేపడుతున్నాం. లేబర్ అడ్డాలు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా మారాలి. పని ఉంటే పనికెళ్తారు.. లేని రోజు లేబర్ అడ్డాల్లో నైపుణ్యం పెంచుకుంటారు. తొలి దశలో లేబర్ అడ్డాలు విజయవంతమైతే.. మిగిలిన ప్రాంతాలకు విస్తరిస్తాం అని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. ప్రస్తుతం మళ్లీ వెయ్యి కోట్లతో పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాం. 2027లో గోదావరి పుష్కరాల్లోపు పోలవరం పూర్తి చేస్తాం. ఆ తర్వాత కృష్ణా నదికి అనుసంధానిస్తాం. డిసెంబర్ నాటికి బందర్‌పోర్టు నిర్మాణం పూర్తి చేస్తాం. హైదరాబాద్-మచిలీపట్నం హైవే ఎక్స్‌ప్రెస్ రోడ్డుగా అభివృద్ధి చెందుతోంది. విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. ఇప్పటి వరకు పెంచలేదు. ఎన్నికలయ్యే వరకు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇస్తున్నానని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం విధించిన ట్రూఅప్ ఛార్జీలను ట్రూడౌన్ చేశాం. గత ప్రభుత్వం 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని విమర్శించారు. ఇకపై ప్రతి సమావేశంలోనూ ఎమ్మెల్యే పనితీరు గురించి ప్రజలనే అడుగుతా. ఎమ్మెల్యే పనితీరు సరిగా లేకుంటే.. వారికి ఇంకొక ఛాన్స్ ఉండదు. అచ్యుతాపురం, గుంటూరు, కర్నూలులో ఈఎస్ఐ ఆస్పత్రులు తీసుకొస్తాం. శ్రీసిటీ, తిరుపతి, అమరావతిలో ఈఎస్ఐ ఆస్పత్రులు తీసుకొస్తాం. అందరూ ఆరోగ్యంగా ఉండాలనేదే మా లక్ష్యం. నేర ప్రవృత్తి వ్యక్తులు రాజకీయాలకు పనికిరారు. వైకాపా అధినేతకు మానసిక సమస్య ఉంది. ఒకసారి అవకాశమిస్తే అందర్నీ మోసం, నాశనం చేశారు. ప్రజావేదికను నిర్మిస్తే.. రెండు గంటల్లో కూల్చేశారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారు. అమరావతిని శ్మశానం అని ప్రచారం చేశారు. పోలవరం పూర్తయి ఉంటే.. రైతులు బంగారం పండించేవారు. నీటి ఎద్దడి ఉండేది కాదు. గొడ్డలి పార్టీకి మద్దతిచ్చేవారు ఒకసారి ఆలోచించుకోండి. బాబాయిని హత్య చేసి గుండెపోటు అన్నారు. మరుసటి రోజు నా చేతిలో కత్తి పెట్టి.. నారాసుర రక్త చరిత్ర అని 'సాక్షి'లో రాశారు. విపక్షంలో ఉండేది వైకాపా కాదు.. గొడ్డలి పార్టీ అని చంద్రబాబు అన్నారు. ఈమేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీ కాదని.. కోడికత్తి, గొడ్డలి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. జగన్‌కు మానసిక సమస్య ఉందని సైతైర్లు గుప్పించారు. ప్రజలు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని నాశనం చేశారని.. అలా చేయడమే ఆయనకు అలవాటుగా మారిందని విమర్శించారు. ఆయన మానసిక పరిస్థితి అందరినీ మోసం చేయడమేనని.. ఆ తర్వాత మాట మార్చడమే పనిగా పెట్టుకున్నారని ఆక్షేపించారు.

శ్రీశైలం దేవస్థానంలోని మల్లమ్మ జయంతి

నంద్యాల జిల్లా శ్రీశైలం మే 1(ప్రజావాణి):శ్రీశైల మల్లికార్జున స్వామి వారి పరమ భక్తులలో ఒకరైన హేమారెడ్డి మల్లమ్మ వారి జయంత్యోత్సవం వైశాఖపౌర్ణమిని పురస్కరించుకుని గోశాల సమీపంలో గల మల్లమ్మ మందిరంలో (మల్లమ్మ ఆనందబాష్పాలు) ఈ రోజు (01.05.2026) సంప్రదాయబద్దం గా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మల్లమ్మవారికి పంచామృత అభిషేకం, జలాభిషేకం తదితర విశేషపూజలు జరిపించబడ్డాయి.ఈ విశేషకార్యక్రమంలో భాగంగా ముందుగా జయంత్యోత్సవ సంకల్పం పఠించబడింది. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం స్తోత్ర పారాయణలతో మల్లమ్మవారికి అభిషేకం, అర్చన జరిపించబడ్డాయి.చివరగా మల్లమ్మను స్తుతిస్తూ పలు భక్తిగీతాలు ఆలాపించబడ్డాయి.కాగా శ్రీశైల మల్లికార్జున స్వామివారి పరమ భక్తులలో హేమారెడ్డి మల్లమ్మ ఒకరు. మల్లమ్మ తల్లిదండ్రులకు సంతానం లేని కారణంగా సంతానం కోసమై వారు మల్లికార్జునస్వామి వారిని సేవిస్తారు. ఒకనాడు

మల్లికార్జునస్వామి కలలో కనిపించి వారికి కుమార్తె కలుగుతుందని, ఆమె వలన వారి వంశం చరితార్థం అవుతుందని తెలియచెబుతాడు.మల్లికార్జునస్వామిఅనుగ్రహముతో మల్లమ్మ జన్మించింది. మల్లమ్మకు బాల్యం నుండే మల్లికార్జునస్వామివారిపై భక్తి అలవడింది.యుక్త వయస్సు రాగానే మల్లమ్మకు తల్లిదండ్రులు వివాహం జరిపిస్తారు. మల్లమ్మ అత్తవారింట అడుగు పెట్టిన వేళావిశేషంతో వారి ఆస్తిపాస్తులు ఎంతగానో పెరుగుతాయి. మల్లమ్మ సహృదయం కారణంగా అందరు కూడా మల్లమ్మను గురించి గొప్పగా చెప్పుకుంటారు.దాంతో మల్లమ్మ తోటికోడలు మరియు ఆమె అత్తగారు మల్లమ్మను ఎన్నో కష్టాలు కలిగిస్తారు. అయినప్పటికి ఎప్పటికప్పుడు మల్లికార్జున స్వామివారు ఆమె కష్టాలను పరిహరింపజేస్తుంటాడు.చివరకు చెప్పుడు మాటలు విని మల్లమ్మ భర్త ఆమె శీలాన్ని శకించి, మల్లమ్మ మెడను నరకబోతాడు. అప్పుడు మల్లికార్జునస్వామి వారి మహిమతో వెంటనే అతని చేతిలోని కత్తి రెండు ముక్కలవుతుంది. దాంతో వాస్తవాన్ని తెలుసుకున్న భర్త మరియు కుటుంబ సభ్యులు మల్లమ్మను మన్నించమని వేడుకుంటారు. అయినప్పటికి లౌకిక జీవితంపై విరక్తి కలిగిన మల్లమ్మ వైరాగ్యంతో కుటుంబాన్నంతా వదిలివేసి శ్రీశైలక్షేత్రానికి విచ్చేసి స్వామివారిని సేవిస్తూ, క్షేత్రానికి విచ్చేసే భక్తులకు శివతత్వాన్ని బోధిస్తూ చివరకు శివసాయుజ్యం పొందిందని చెప్పబడుతోంది.కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ప్రధాన అర్చకులు వీరయ్య స్వామి, పర్యవేక్షకులు పలువురు అర్చకస్వాములు సిబ్బంది పాల్గొన్నారు.

నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు సుండి పెంటలోని అనధికారిక నివాసాల తొలగింపుకు చర్యలు

- శ్రీశైలం జలవనరుల శాఖ క్వార్టర్స్ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సమీక్ష

నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు సుండిపెంట మే 01: (ప్రజావాణి): శ్రీశైలం ప్రాంతంలోని జలవనరుల శాఖకు చెందిన క్వార్టర్స్ మరియు ఖాళీ స్థలాల్లో ఉన్న అనధికారిక ఆక్రమణలను చట్టపరంగా తొలగించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో శ్రీశైలం జలవనరుల శాఖ క్వార్టర్స్‌తో పాటు ఖాళీ స్థలాలపై జరిగిన ఆక్రమణలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, హైకోర్టు ఉత్తర్వుల

మేరకు అనధికారికంగా నివాసం ఉంటున్న వారిని చట్టపరమైన విధానంలో, పారదర్శకంగా తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చారు. అదేవిధంగా, ఆక్రమణలపై పూర్తి స్థాయి సర్వే నిర్వహించి ఖచ్చితమైన వివరాలను సిద్ధం చేయాలని, సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వ భూములు మరియు క్వార్టర్స్‌ను ఆక్రమణల నుండి విముక్తి చేయడం ద్వారా వాటిని అసలు ప్రయోజనాలకు వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో రాము నాయక్, ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ, శ్రీశైలం డ్యాం ఎస్ఈ బాలచంద్రారెడ్డి, ల్యాండ్ సర్వే ఏడి శ్రీరామ్, శ్రీశైలం తహసీల్దార్ కె.వి. శ్రీనివాసులు తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు...

- ఉస్తెల సృజన సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు

మే 1 ప్రజావాణి చింతలపాలెం :ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే ఉత్సవాలను చింతలపాలెం మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయం సోమిరెడ్డి వెంకటరెడ్డి భవన్ వద్ద మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.సిపిఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సృజన ఆవిష్కరించారు. అనంతరం సృజన మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పనిచేస్తున్న కార్మిక కర్షక సోదరులందరికీ మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను, హక్కులను కాలరాస్తూ, కార్మికులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకురావాలని చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరంతరం శ్రామికుల పక్షాన వారి హక్కుల కోసం సిపిఐ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చింతిరాల రవి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు చిత్తలూరి వీరబాబు,

వీరంరెడ్డి జ్యోతి వీరారెడ్డి, సిపిఐ మండల నాయకులు అబ్దుల్ భాషా, భీమిశెట్టి పద్మ,తాళ్లూరీ సత్యనారాయణ, భీమీశెట్టి సత్యం, షేక్ జియాలుద్దీన్,దొంగల అంకరాజు, తోకల సైదులు, మైబు, శాగంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తల కొండారెడ్డి,చింతిరాల నాగేశ్వరరావు, చింతిరాల రామారావు, చిలక యేసు,రాకేష్, సాయి, వెంకటేశ్వర్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, మామిడి ఎల్లయ్య, గురవయ్య, మహమ్మద్ జానీ,అబ్దుల్, నాగిరెడ్డి, జానిమియ,హుస్సేన్, దస్తగిరి, గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ కార్మికులారా ఏకంకండి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

- సి పి ఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 01 దేశంలోని సమస్త కార్మికులు, కూలీలు, ఉద్యోగులు, అసంఘటిత రంగ కార్మికులు మరియు నిరుద్యోగ యువత కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటాలు ఆగవు

--- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మే డే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మే డే ఆవిర్భావం కార్మికుల హక్కుల కోసం జరిగిన గొప్ప పోరాటాల ఫలితమని పేర్కొన్నారు. 19వ శతాబ్దంలో అమెరికాలో కార్మికులు రోజుకు 12--16 గంటలు పని చేయాల్సి వచ్చేదని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కోసం భారీ ఉద్యమాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో వేలాది కార్మికులు సమ్మెకు దిగారని, ఆ సమయంలో జరిగిన హేమార్కెట్ ఘటనలో పోలీసులు కాల్పులు జరపడంతో పలువురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారని వివరించారు. ఈ సంఘటన ప్రపంచ కార్మిక ఉద్యమానికి చారిత్రక మలుపు తీసుకువచ్చిందన్నారు. తదుపరి, 1889లో అంతర్జాతీయ కార్మిక సంఘాల సమావేశంలో మే 1ను ప్రతి సంవత్సరం అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా పాటించాలని నిర్ణయించారని తెలిపారు. మే డే అనేది కార్మిక వర్గం సాధించిన హక్కులు, త్యాగాలు, పోరాటాల చరిత్రను గుర్తుచేసే రోజు అని అన్నారు. 8 గంటల పని విధానం, కనీస వేతనం, కార్మిక హక్కులు ఇవన్నీ కార్మికుల దీర్ఘకాల పోరాటాల ఫలితమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కాడారి సునీల్, సిపిఐ మండల కార్యదర్శి పూసాల రమేష్, పట్టణ కార్యదర్శి కల్లేపల్లి నవీన్, మండల సహాయ కార్యదర్శి ఆరెపల్లి మానస్ కుమార్, ప్లంబింగ్ యూనియన్ అధ్యక్షుడు చంద్రగిరి ఉదయ్, ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్యతో పాటు కార్మికులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు బోదుల బండలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి"ప్రజా దర్బార్"

- మంత్రి ఆదేశాలతో దరఖాస్తులను శరవేగంగా పరిశీలిస్తున్న అధికారులు...?

నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి మే 1 :పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకే చేర్చే లక్ష్యంతో తెలంగాణ, రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేపట్టిన 'ప్రజా దర్బార్' కార్యక్రమాలు శనివారం మధ్యాహ్నం 02:30 గంటలకు నేలకొండపల్లి మండలం బోదులబండ క్లస్టర్ పరిధిలోని ప్రజా దర్బార్ బోదులబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరగనుంది. బోదులబండ, మోటాపురం, రాజేశ్వరపురం, శంకరగిరి తండా, పైనంపల్లి, చెన్నారం, కోరట్లగూడెం, మండ్రాజుపల్లి, సుర్దేపల్లి, రామచంద్రపురం, కొత్తకొత్తూరు, తిరుమలాపురం గ్రామాల ప్రజలు హాజరు కానున్నారు.ఈ సదస్సులలో ప్రధానంగా భూ సమస్యలు , ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు, పింఛన్లు వంటి అంశాలపై ప్రజల నుంచి విన్నపాలను స్వీకరిస్తారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అన్ని

శాఖల ఉన్నతాధికారులు వేదికపైనే అందుబాటులో ఉండాలని, అర్హులైన బాధితులకు తక్షణ పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.సంబంధిత 39 గ్రామాల ప్రజలు తమ సమస్యల దరఖాస్తులతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలు బి.ఆర్.ఎస్ కె.వి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనైనది

గరిదేపల్లి ప్రజావాణి మే 1: గరిదేపల్లిమండల కేంద్రంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను బలహీనపరిచిందని వారు ప్రవేశపెట్టిన మూడు కార్మిక చట్టాలు ఉపసరించుకోవాలని కోరారు లేని పక్షాన ప్రజలు వారికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు . గరిదేపల్లి గ్రామ సీనియర్ కార్మిక నాయకులు ఎడవెల్లి నరసింహ జెండా ఆవిష్కరించరూ, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, వీరయ్య గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి మన్సూర్ అలీ, ధనయ్య గౌడ్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రధాని సైదులు,మండల ఉపాధ్యక్షుడు పెండెం వెంకట్ రాములుగౌడ్,, రాజ్ మహమ్మద్, సీనియర్ నాయకులు కానుగు నగేష్ , ప్రధాని వీరస్వామి, యడవల్లి రామకృష్ణ ,వేణు, చిట్యాల లింగయ్య, నాగయ్య, రెబ్బ సురేష్, పెండం పాపయ్య, పెండం కాశయ్య , ట్రాక్టర్ డ్రైవర్ కార్మికులు, కార్మిక నాయకులు,తదితరులు పాల్గొనడం జరిగింది

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- హెచ్ యన్ ఎస్ బ్రదర్స్

గరిదేపల్లి ప్రజావాణి మే 1 :గరిదేపల్లి మండల పరిధిలో ఉన్న గారకుంట తండ గ్రామంలో హెచ్ యన్ ఎస్ బ్రదర్స్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సహకారంతో గారకుశీట తండా ప్రాథమికపాఠశాలలో పరెడ్డిగూడెం కొండయ్య గూడెం గానుగ బండ కలమలచెరువు గ్రామస్తులతో కలిసి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో గ్రామంలో ఉన్న ప్రజలు పరిసర ప్రాంత ప్రజలు వచ్చి కంటి వైద్య శిబిరంలో పాల్గొన్నారు సుమారు 60 మంది పాల్గొని 16 మంది కంటి ఆపరేషన్లు చేయాలని డాక్టర్లు గుర్తించారు వేసవికాలంలో ఇలాంటి ఉచిత శిబిరాలను వినియోగించుకోవాలని ముందు ముందు కూడా హెచ్ యన్ ఎస్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలతో మీ ముందుకు వస్తామని వారు అన్నారు కంటి వైద్య శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు సద్వినియోగం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చింతకాయల చామంతి క్యాంపు కోఆర్డినేటర్ సరికొండ రామలింగరాజు హెచ్ యన్ ఎస్ బ్రదర్స్ సభ్యులు సామాజిక సేవాకర్త గుగులోతు నరేందర్ నాయక్ సందీప్ నాయక్ బచ్చలకూరి కోటయ్య వెంకట్రాం నాయక్ నందా నాయక్ లకుపతి నాయక్ సక్రు నాయక్ గన్నోజు సత్యనారాయణ చారి చిన్ని తదితరులు పాల్గొన్నారు

మే డే సందర్భంగా కార్మికులకు మంత్రి శ్రీధర్ బాబు శుభాకాంక్షలు.

మంతిని. మన ప్రజావాణి. మంతినిలో ఈరోజు గాంధీ చౌక్ వద్ద నిర్వహించిన మేడే వేడుకల్లో మంత్రి శ్రీధర్ బాబు కార్మిక సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు శ్రీధర్ బాబు కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని ముఖ్యంగా మున్సిపల్ కార్మికులు పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతూ అభివృద్ధికి విశేషంగా తోడ్పడుతున్నారని అన్నారు పనిచేస్తున్న కార్మికుల్లో ఇల్లు లేని వారికి గుర్తింపు ఇచ్చి వారికి ఇందిరమ్మ ఇల్లు అందించే ప్రక్రియ త్వరలో చేపడుతామని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కార్మికులు నాయకులు పాల్గొన్నారు

ఉపాధి హామీ పనిలో మేడే వేడుకలు.

దుబ్బపల్లి. మన ప్రజావాణి. మంతని మండలం దుబ్బ పల్లి గ్రామంలో ఈరోజు ఉపాధి హామీ పనిలో కార్మికులు మేడే వేడుకలు జరుపుకున్నారు ఇది కార్మికుల మహోత్సవం కానీ ఒక పండగల కాకుండా అది కార్మికుల కష్టాన్ని గుర్తుచేసే రోజుఅని పట్టణాల నిర్మాణం రోడ్ల నిర్మాణం కార్మికుల పని ఇవన్నీ కార్మికుల చేతుల మీదనే నడుస్తున్నాయి అయినవారికి సరైన భద్రత భవిష్యత్తు మాత్రం ఇంకా కలగానే ఉంది పనిచేసిన సరైన వేతనం లేదు కొన్ని చోట్ల తమ హక్కుల కోసం నిరసన చేయాల్సి వస్తుంది కష్టపడి పనిచేసి హక్కులు పొందడానికి కూడా పోరాటం చేయాల్సిందే ఎండలో పనిచేసే కార్మికుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది ఎండలో పని కోసం వెళ్లిన వారు ప్రాణాలతో తిరిగి వస్తారని హామీ లేదు ప్రభుత్వ పథకాలు ఉన్న అది కార్మికులకు సరిగ్గా పనిచేయడం లేదు కార్మికుడు జీవితమంటే – ఉదయం కూలి కోసం పోరాటం – మధ్యాహ్నం ఎండలో శ్రమ – సాయంత్రం అనిచ్చితి.దేశం ఎదగాలంటే ముందుగా కార్మికుల జీవితం మెరుగుపడాలి అని కార్మికులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

ప్రకృతి వ్యవసాయ రైతులకు కీలక ఉత్పత్తుల పంపిణీ చేసిన కే.వి.కే- గడ్డిపల్లి శాస్త్రవేత్తలు

గరిదేపల్లి ప్రజావాణి మే 1 :ప్రకృతి వ్యవసాయాన్ని చేస్తున్న రైతులకు కీలక ఉత్పత్తుల పంపిణీ చేసినట్లు కే.వి. కే – గడ్డిపల్లి సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇంచార్జీ డి.నరేష్ తెలిపారు. శుక్రవారం నాడు కెవికె గడ్డి పల్లిలో రైతులకు కీలక ఉత్పత్తుల పంపిణీ చేసి తదుపరి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ భారత ప్రభుత్వము వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరియు అటారి హైదరాబాద్ వారి సహకారంతో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ, ప్రదర్శన మరియు అవగాహన కార్యమాలు నిర్వహిస్తూ రైతులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో దేశీ అవులను కలిగి ఉన్న ఎంపిక చేసిన పది మంది రైతులకు ప్రకృతి వ్యవసాయంలో జీవామృత తయారీకి , నీమస్త్రం, బ్రహ్మాస్త్రం మొదలగు వాటి తయారీకి కావలసిన 200 లీటర్ల ప్లాస్టిక్ డ్రమ్ములు, పొర్టబుల్ వర్మీ బెడ్స్, దశ పత్ర కషాయం, పంచగవ్య, నీమాస్త్రం, అగ్నిస్త్రం ప్రతిది 20 లీటర్లు చొప్పున. పది మంది రైతులకు అందజేయడం జరిగింది. ప్రకృతి వ్యసాయం చేపట్టే రైతులను సంగటితం చేసి మార్కెటింగ్ అవకాశాలపై కూడ తగు సూచనలు సలహాలు అందిస్తూ తోడ్పడుతమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కే.వి.కే శాస్త్రవేత్తలు డి.నరేష్, ఉ ఎ.కిరణ్, మరియు రైతులు శేషు కుమార్, వెంకట్ రెడ్డి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు. ఫొటో: రైతులకు ప్లాస్టిక్ డ్రమ్ములు, ద్రావణాలు కాషాయాలు కీలక ఉత్పత్తుల ను పంపిణీ చేస్తున్న కే .వి. కే – గడ్డిపల్లి శాస్త్రవేత్తలు.

ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలి: జడ్పీ సీఈవో

ప్రజావాణి మే 01:మోతే మండలం రాఘవపురం ఎక్స్ రోడ్ లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను జడ్పీ సీఈవో, డిఆర్డిఓ శిరీష గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు.కూలీల హాజరును,పనుల నాణ్యతను స్వయంగా పరిశీలించిన ఆమె,రికార్డులను పక్కాగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఎండల తీవ్రత దృష్ట్యా కూలీలకు పని ప్రదేశంలో త్రాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఆంజనేయులు గారు, ఎ పి ఓ,కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

కనగర్తి గ్రామంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్న

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 01:పెద్దపల్లి మండలంలోని కనగర్తి గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొని గ్రామదేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మాజీ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, “తెలంగాణ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు బొడ్రాయి వంటి ఆరాధ్య విగ్రహాలు ప్రతీకలు. గ్రామదేవతల పట్ల భక్తి భావం, గ్రామ ఐక్యతకు ఈ తరహా కార్యక్రమాలు నిదర్శనం. కనగర్తి గ్రామ ప్రజలు ఐక్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం. గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటే ప్రజల్లో సత్సంబంధాలు, శాంతి, సౌభ్రాతృత్వం మరింత పెరుగుతాయి” అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపల్లిలో వైభవంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

బెజ్జంకి, మే 1 (ప్రజావాణి):సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం నర్సింహులపల్లి గ్రామపంచాయతీలో ముదిరాజ్ కులస్తులు నూతనంగా ఏర్పాటు చేసుకున్న కులదేవత పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సంప్రదాయాల పరిరక్షణతో పాటు ఐక్యత పెంపొందించేందుకు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విజయోత్సవం
విద్యార్థులకు ఘన సన్మానం

- సర్పంచ్ తిరుమల వెంకటేష్, ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్‌అఫ్రిన్ ని ఘనంగా సన్మానించారు

జమ్మికుంట మే 1(ప్రజావాణి)జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2026 ఎస్ఎస్ సి పరీక్షల్లో పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా అత్యధికంగా 518 మార్కులు సాధించిన మడిపల్లి గ్రామానికి చెందిన ఎండి అఫ్రీన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందివిద్యార్థుల ఈ విజయాన్ని పురస్కరించుకుని మడిపల్లి సర్పంచ్ తిరుమల వెంకటేష్, ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్‌అఫ్రిన్ ని ఘనంగా సన్మానించారు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారుఈ సందర్భంగా సర్పంచ్ తిరుమల వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ పాఠశాల విద్యార్థులు 100% ఫలితాలు సాధించడం చాలా ఆనందదాయకమని తెలిపారు. ఎండి అఫ్రీన్ వంటి విద్యార్థులు గ్రామానికి ఆదర్శంగా నిలుస్తారని చెప్పారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలోతిరుమల వెంకటేష్, ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనాథ్, వార్డ్ సభ్యులు చంద్రమౌళి శ్రీను రాములు సురేష్ శ్రీనివాసు రైమాన్ గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు

పంతులమ్మగా మారిన లక్ష్మిపూర్ సర్పంచ్ ముక్కిస కవిత

బెజ్జంకి, మే 1 (ప్రజావాణి):సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని లక్ష్మిపూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో జరిగే అన్నప్రాసన కార్యక్రమాని సర్పంచ్ ముక్కిస కవిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం సర్పంచ్ ముక్కిస కవిత చిన్నారులతో కలిసి సమయం గడిపి, వారికి (అ ఆ) అక్షరాలను ఎలా రాయాలో నేర్పిస్తూ పంతులమ్మగా మారి అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల్లో విద్యపై ఆసక్తి పెంచేలా ప్రోత్సహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి తో కలిసి అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించి చిన్నారులకు బాలంమృతం, కోడిగుడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగాధర్ హరీష్‌తో పాటు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. గ్రామంలో విద్యాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పలువురు అభిప్రాయం.

సిపిఐ ఆధ్వర్యంలో ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా మేడే ఉత్సవాలు

మన ప్రజావాణి పినపాక నియోజకవర్గం మే: 01:అళ్లపల్లి మండలంలో మే డే ఉత్సవాలను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతంగా పది చోట్ల జెండావిష్కరణలు చేయటం జరిగింది. మండల కార్యదర్శి కొమరం హనుమంత రావు అధ్యక్షతన జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య పాల్గొని మేడేని ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. అంతర్జాతీయ కార్మిక, శ్రామికుల హక్కుల దినం కార్మికుల నెత్తుటి రక్తంతో సాధించినటువంటి రోజు మేడే. రోజు 16 గంటలు పనిచేస్తున్నటువంటి నాటి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి ఎనిమిది గంటల పని కల్పించినటువంటి గొప్ప రోజు మేడే. ఈ పవిత్రమైన మే డే సందర్భంగా శ్రామిక కార్మిక కర్షక వర్గాలు మరింతగా పోరాడి మరిన్నిహక్కుల సాధించాలని వారు అన్నారు. అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులకు ఎనిమిది గంటల పని కోసం జరిగిన హే మార్కెట్ ఘటన పోలీస్ కాల్పులకు దారితీసింది దీని పునాదిగా శ్రమ దోపిడీ వ్యతిరేకంగా కార్మికులు చేసిన త్యాగానికి ఇది ప్రతీక నాడు పరిశ్రమలలో కార్మికుల రోజుకు 16 నుంచి 18 గంటలు పని చేసేవారు దీని వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని కోసం 8 గంటల విశ్రాంతి కోసం జరిగిన పోరాటమే ఈ మేడే మేడే రోజున చికాగో నగరంలో నాటి పోలీస్ కాల్పులలో ప్రాణాలు కోల్పోయిన కార్మిక అమరవీరుల త్యాగం వల్లనే ఈ రాజు ప్రపంచ కార్మికులకు ఎనిమిది గంటల పని దినం అనేది సాధించడం జరిగింది. అమెరికా వ్యాప్తంగా సమ్మెలు జరిగాయి మే ఒకటి అమెరికా వ్యాప్తంగా సమ్మె లు జరిగాయి.పారిస్ లో జరిగిన అంతర్జాతీయ కార్మిక సమావేశంలో చికాగో సమ్మెను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా మేడే రోజు అమరులైనటువంటి కార్మికుల అమరత్వానికి గుర్తుగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి కార్మికులందరికీ ఏటా మే 1న కార్మిక దినోత్సవం జరుపుకోవాలని ప్యారిస్ లోని ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం మే 1న ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి శ్రామిక కార్మిక వర్గం వైభవంగా ఘనంగా జెండాలు ఎగిరేసి జరుపుకుంటారు ఇది కార్మిక ఐక్యతకు వారి హక్కులను శ్రమను గౌరవించే రోజు గా ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు ఎర్రజెండాలు ప్రదర్శనలు చేసి ఎర్రజెండాలో తోరణాలు కట్టి ఎర్రజెండా కార్మికుల పక్షాన శ్రామికుల పక్షాన ఉన్నందుకు గర్వంగా ప్రపంచవ్యాప్తంగా ఈరోజు ఒక పండుగ జరుపుకుంటారు ఈరోజు కార్మికుల కష్టాన్ని గుర్తించి వారికి మెరుగైన పని పరిస్థితి కల్పించే ఒక గొప్ప అవకాశాన్ని ఇచ్చినటువంటి సంఘటన నాడు చికాగోలో జరిగినటువంటి కార్మికులు గుర్తుగా ఈ మేడేని ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవాలని ఈ మేడే కార్యక్రమంలో ప్రతి సంవత్సరం పాల్గొంటున్నాను ఈ సంవత్సరం కూడా పాల్గొనే అవకాశం వచ్చినందుకు గర్వపడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో కార్మిక వర్గం శ్రామిక వర్గం అంత ఐక్యమై ఏకమై ఈ వనరు సమానంగా రావాలని కోరుకుంటూ నేడే ప్రపంచ కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు నరెడ్ల రాంబాబు, వజ్జ పగడయ్య, ఎస్కే రహీం, ఆళ్లపల్లి మండల సీనియర్ నాయకులు డికొండ మల్లేష్,ఏఐటీయూసీ మండల కార్యదర్శి సహదేవ్, మాజీ ఉప సర్పంచ్ మండల నాయకులు మలిపెద్ది లాజర్ తాళ్లపల్లి రమేష్ గొగ్గల రాజేందర్, కసనబోయిన నరేష్ రెడ్డి మల్ల సమ్మయ్య నరేడ్ల బిక్షం యేసు సురేందర్, అరే, రామకృష్ణ శ్రీరామ హరీష్ ఎల్లబోయిన నవీన్ కండే రాంబాబు గుంతోజు శివ సందీప్ బన్నీ కుంట స్వాగత్ జోగా మల్లేష్ నరసింహారావు పాయం సత్యం,వగలబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ కార్మికులారా ఏకంకండి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

- దేశంలోని సమస్త కార్మికులు, కూలీలు, ఉద్యోగులు, అసంఘటిత రంగ కార్మికులు మరియు నిరుద్యోగ యువత కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటాలు ఆగవు
- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 01పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మే డే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మే డే ఆవిర్భావం కార్మికుల హక్కుల కోసం జరిగిన గొప్ప పోరాటాల ఫలితమని పేర్కొన్నారు. 19వ శతాబ్దంలో అమెరికాలో కార్మికులు రోజుకు 12--16 గంటలు పని చేయాల్సి వచ్చేదని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కోసం భారీ ఉద్యమాలు ప్రారంభమయ్యాయని చెప్పారు.1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో వేలాది కార్మికులు సమ్మెకు దిగారని, ఆ సమయంలో జరిగిన హేమార్కెట్ ఘటనలో పోలీసులు కాల్పులు జరపడంతో పలువురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారని వివరించారు. ఈ సంఘటన ప్రపంచ కార్మిక ఉద్యమానికి చారిత్రక మలుపు తీసుకువచ్చిందన్నారు.తదుపరి, 1889లో అంతర్జాతీయ కార్మిక సంఘాల సమావేశంలో మే 1ను ప్రతి సంవత్సరం అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా పాటించాలని నిర్ణయించారని తెలిపారు. మే డే అనేది కార్మిక వర్గం సాధించిన హక్కులు, త్యాగాలు, పోరాటాల చరిత్రను గుర్తుచేసే రోజు అని అన్నారు. 8 గంటల పని విధానం, కనీస వేతనం, కార్మిక హక్కులు ఇవన్నీ కార్మికుల దీర్ఘకాల పోరాటాల ఫలితమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కాడారి సునీల్, సిపిఐ మండల కార్యదర్శి పూసాల రమేష్, పట్టణ కార్యదర్శి కల్లేపల్లి నవీన్, మండల సహాయ కార్యదర్శి ఆరెపల్లి మానస్ కుమార్, ప్లంబింగ్ యూనియన్ అధ్యక్షుడు చంద్రగిరి ఉదయ్, ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్యతో పాటు కార్మికులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బహుజన రాజ్యమే లక్ష్యం

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు విభ్రాం శేఖర్

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 02:స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా, పాలకులు మారినా అణగారిన వర్గాల పరిస్థితి మారలేదని బహుజన సమాజ పార్టీ (బీఎస్పీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు విభ్రాం శేఖర్ విమర్శించారు.పార్లమెంట్ ఇంచార్జి వరికిల్ల మల్లేష్ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షుడు ఇరికిల్ల రాజనర్సయ్య అధ్యక్షతన జిల్లా కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు విభ్రాం శేఖర్, వరంగల్ జోన్-2 చీఫ్ జోనల్ ఇంచార్జి దాగిళ్ల దయానంద రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా విభ్రాం శేఖర్ మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీ పాలించినా, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్నా దళితులు, బహుజనుల సమస్యలు యథాతథంగానే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో జరిగినట్లుగానే నేటికీ దళితులపై దాడులు, అత్యాచారాలు కొనసాగుతున్నాయని, దీనికి బహుజనులు పాలితులుగా ఉండటమే కారణమని పేర్కొన్నారు. బహుజనుల కష్టాలు తీరాలంటే రాజ్యాధికారం సాధించడం తప్ప మరో మార్గం లేదని, ఆ దిశగా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఉత్తరప్రదేశ్‌లో కాన్షీరామ్,అంబేద్కర్ ఆశయాలతో పేద ప్రజలకు ఓటు హక్కు విలువను చాటిచెప్పినట్లే, తెలంగాణ లోనూ అదే దిశగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.ఎన్నికల్లో అగ్రవర్ణాల ధనబలాన్ని ఎదుర్కోవడానికి బహుజనుల వద్ద బలమైన సిద్ధాంతం, ఓటు బలం ఉన్నాయని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో ధనబలం కంటే ప్రజల ఆకాంక్ష గెలిచినట్లే, రాబోయే రోజుల్లో బహుజన ఉద్యమం కూడా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.వచ్చే 2028 ఎన్నికల నాటికి తెలంగాణ రాష్ట్రంలో బీఎస్పీ జెండా ఎగురవేసి, బహుజన రాజ్యాన్ని స్థాపించడమే తమ లక్ష్యమని విభ్రాం శేఖర్ ప్రకటించారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్, జిల్లా కార్యదర్శి నక్క తిరుపతి, కోశాధికారి పులిపాక బొండ్యాలు, మహిళా కన్వీనర్ అనిత, పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి సిపెల్లి కొమురయ్య, అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య, ఉపాధ్యక్షుడు భూమయ్య, కోశాధికారి మల్లారపు రవి, పట్టణ అధ్యక్షురాలు రామిళ్ల శారదతో పాటు నియోజకవర్గ స్థాయి బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మణుగూరులో మే డే వేడుకలు ఘనంగా

- కోల్ ట్రాన్స్‌పోర్ట్ గుమస్తాల సంఘంలో జెండా ఆవిష్కరణ

మన ప్రజావాణి పినపాక నియోజకవర్గంమే 01 :అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా మణుగూరు మండలంలోని జూ రోడ్‌లో ఉన్న కోల్ ట్రాన్స్‌పోర్ట్ గుమస్తాల సంఘం కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికుల సేవలను స్మరించుకుంటూ, వారి హక్కులు మరియు సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు. కార్మికుల ఐక్యతే సమాజ అభివృద్ధికి బలమైన పునాది అని ఆయన పేర్కొన్నారు.అనంతరం ముగ్గురు కోల్ ట్రాన్స్‌పోర్ట్ గుమస్తాలు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే ఆత్మీయంగా ఆహ్వానించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోల్ ట్రాన్స్‌పోర్ట్ గుమస్తాల సంఘం నాయకులు, 14 టైర్ యూనియన్ నాయకులు, 12 టైర్ యూనియన్ నాయకులు, బొగ్గు ముఠా కార్మికులు, నియోజకవర్గ మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, డ్రైవర్లు, కార్మికులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

మే డే స్ఫూర్తితో కార్మిక హక్కులకై పోరాడుదాం

● సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కల్లెపల్లి అశోక్

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే 01:మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కల్లెపల్లి అశోక్ పిలుపునిచ్చారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన అశోక్, కార్మికుల దీర్ఘకాల పోరాటాల ఫలితంగా వచ్చిన 8 గంటల పని విధానాన్ని కొంతమంది కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం బలహీనపరుస్తోందని విమర్శించారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికులకు అనుకూలంగా ఉన్న చట్టాలను రద్దు చేసి, బడా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తున్నదని అన్నారు. 12 గంటల పని విధానాన్ని ప్రోత్సహిస్తూ కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలి, ప్రతి కార్మికునికి ఉద్యోగ భద్రతతో పాటు ప్రమాద బీమా కల్పించాలన్నారు.పెట్రోల్, డీజిల్, గ్యాస్ మరియు నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించి నియంత్రించాలని ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు బీజేపీని విమర్శిస్తూ, మరోవైపు కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటోందని విమర్శించారు. జీఓ నంబర్ 282 ద్వారా కార్మికులతో రాత్రి 10 గంటల వరకు పని చేయించే విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వంద్వ వైఖరికి ఉదాహరణ అని అన్నారు.కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని, అన్ని రంగాల కార్మికులు మే డే స్ఫూర్తితో ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఇల్లు లేని కార్మికులకు గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జిల్లాల ప్రశాంత్, మోదంపల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్, స్వర్ణ ప్రకాష్, ఈర్ల శంకర్, నరేష్, ఎండి కాజా, వెంకటస్వామి,కిరణ్,ముస్తఫా,తిరుపతి,అభితదితరులు పాల్గొన్నారు

సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

గరిడేపల్లి ప్రజావాణి మే 1 :గరిడేపల్లి మండల కేంద్రంలో సిఐటియు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం దోసపాటి బిక్షం అధ్యక్షతన జరిగినది సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరించినారు ఈ కార్యక్రమాన్నిదేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.కె యాకూబ్ మాట్లాడుతూ కార్మికులు తన హక్కులను రక్షించుకోవడం కోసం 140 సంవత్సరాలుగా పోరాడుతున్న పాలకులు తమ చేతిలో బలం ఉందని చెప్పేని పార్లమెంటులో బిజెపి ప్రతిపక్ష సభ్యులు పార్లమెంటులో లేని సమయంలో 44 లేబర్ కోళ్లను రద్దుచేసి నాలుగు లేబర్ కోళ్లను తీసుకొచ్చి కార్మిక వర్గం తో చెలగాటమాడుతున్నది అన్నారు భారతదేశ వ్యాప్తంగా కార్మికులు ఒకటై కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైందని బిజెపి కి కాలం చెల్లి రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయని యాకూబ్ అన్నారు అనంతరం సిఐటియు జెండాను జిపి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొండ సైదులు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంబటి బిక్షం ఏనాల సోమయ్య తుమ్మల సైదయ్య బి శ్రీనివాస్ దోసపాటి సుధాకర్ బిక్షం రాయిరాల శ్రీనివాస్ మీసాల మట్టయ్య యూనియన్ నాయకులు అమరవరం శ్రావణ్ కుమార్ గోపగాని సత్యనారాయణ రావుల వెంకన్న ఎల్లావుల నారాయణ బి రామారావు శ్రీలక్ష్మి సరిత ఉమా జయమ్మ పోలేపల్లి బువ్వమ్మ మహేష్ జక్కుల నాగేశ్వరరావు సిద్దయ్య మండల సైదులు సారెడ్డి సైదిరెడ్డి పందిరి వీరారెడ్డి కార్మికులు తదితరులు పాల్గొన్నారు

సంగారెడ్డి జిల్లాలో పని చేయడం గొప్ప అనుభూతి కలెక్టర్ ప్రావీణ్య

● అభివృద్ధి పథంలో జిల్లా పురోగతికి కృషి
నూతన కలెక్టర్ ప్రతీక్ జైన్

మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 01 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: సంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహించడం ఎంతో గొప్ప అనుభూతిని కలిగించిందని, జిల్లాతో ఏర్పడిన అనుబంధం ఎన్నటికీ మర్చిపోలేనని ఇటీవల బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. రహదారులు, భవనాల ప్రత్యేక కార్యదర్శిగా ప్రావీణ్య బదిలీపై వెళ్లిన సందర్భంగా గురువారం రాత్రి కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆమెకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఇదే వేదికపై నూతన జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్కు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొని, బదిలీ పై వెళ్లిన కలెక్టర్ ప్రావీణ్య సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రావీణ్య మాట్లాడుతూ, తాను జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి కింది స్థాయి ఉద్యోగి నుంచి ప్రతి శాఖాధికారి వరకు అందరూ సంపూర్ణ సహకారం అందించారని తెలిపారు.జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో అందరి సహకారం ఎంతో కీలకంగా నిలిచిందన్నారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికలను ఎలాంటి ఆటంకాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించగలిగామని చెప్పారు. సంగారెడ్డి జిల్లాకు సమర్థవంతమైన అధికారి కలెక్టర్గా రావడం సంతోషకరమని, ఆయన నాయకత్వంలో జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. అధికారులు ఇదే సమన్వయంతో నూతన కలెక్టర్కు సహకరించాలని సూచించారు. నూతన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ప్రావీణ్య జిల్లా కలెక్టర్గా తనదైన ప్రత్యేక ముద్ర వేశారని కొనియాడారు. జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్య సాధనకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రావీణ్యతో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకున్నారు. ఆమె సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, రెవెన్యూ, ట్రెసా. ఇనియన్.అధ్యక్షులు గంగాధర్.కిరణ్ కుమార్ టీఎన్జీఓ తదితర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

హక్కుల రక్షణకు కార్మికలోకం ఏకం కావాలి: జన్ను రమేష్

● చెన్నారావుపేటలో ఎర్రజెండా రెపరెపలు.. ఘనంగా మే డే 141వ వార్షికోత్సవం

చెన్నారావుపేట మే1 (ప్రజావాణి) :ప్రపంచవ్యాప్తంగా కార్మికులు తమ హక్కుల కోసం సాగించిన చారిత్రాత్మక పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని ఎం.సి.పి.ఐ.(యు) మండల కార్యదర్శి జన్ను రమేష్ పిలుపునిచ్చారు. మే డే ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్మిక అమరవీరులకు నివాళులర్పించారు.?ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మండిపడ్డారు. కార్మికులు రక్త మాంసాలను ధారపోసి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని కేంద్రం నీరుగారుస్తోందని, కార్మిక భద్రతను ప్రశ్నార్థకం చేస్తూ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.దేశానికి వెన్నెముకలాంటి రైల్వే, తంతి తపా, ఎల్ఐసీ, బొగ్గు గనులు వంటి ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం ధారాదత్తం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ పరం చేయడం దేశ ఆర్థిక వ్యవస్థకు గొడ్డలిపెట్టని హెచ్చరించారు.వ్యవసాయ రంగం కుదేలై రైతులు అప్పుల పాలవుతున్నారని, పండించిన పంటకు మద్దతు ధర ఇచ్చే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మద్దతు ధరపై చట్టబద్ధమైన గ్యారెంటీ కల్పించాలని కోరారు.చికాగో కార్మికుల త్యాగాలను స్మరిస్తూ, బానిస సంకెళ్లను తెంచుకోవడానికి కార్మిక, కర్షక వర్గాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సాంబయ్య, కల, భవాని, శ్రీను, శేఖర్ తదితరులు పాల్గొని మే డే నినాదాలతో హోరెత్తించారు.

కార్మిక చట్టాలు సంక్షేమ పథకాలపై న్యాయ విజ్ఞాన సదస్సు...

● భవన నిర్మాణ కార్మికులకు కార్మిక చట్టాలు పథకాలకు సంబంధించిన కర పత్రాల అందజేత.

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 01:జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ , యాదాద్రి భువనగిరి అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు ఆదేశాల మేరకు శుక్రవారం రోజు బస్వాపురం గ్రామంలో నేడు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు , ఇతరులకు కార్మిక చట్టాలు , సంక్షేమ పథకాలపై న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో న్యాయ సహాయ న్యాయవాదులు బి. వెంకటేశం , ఎన్. రాజశేఖర్ , న్యాయవాది రాసాల శ్రీకాంత్ కార్మిక సంక్షేమ చట్టాలపై అవగాహన కల్పించి ప్రతీ ఒక్కరు కార్మిక శాఖ నుండి గుర్తింపు కార్డ్ తీసు కోవాలని , ఇశ్రమ్ వ్యవస్థను ఉపయోగించుకొని వివిధ రంగాల కార్మికులు నమోదు చేసుకోవాలని తద్వారా సంక్షేమ పథకాల లబ్ధికి అర్హత పొంది సద్వినియోగం చేసు కోవాలని , అసంఘటీత కార్మికులకు కూడా చట్ట పరిధిలో హక్కులు కల్పించ బడ్డాయని తెలిపారు. కార్యక్రమంలో పంచాయత్ కార్యదర్శి రాంబాబు , గ్రామ సర్పంచ్ భిక్షపతి గౌడ్ ,ఉప సర్పంచ్ సామల వినయ్ లు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు చట్టాలపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని అందరం రాజ్యాంగ బద్దంగా నడుచుకున్నప్పుడే మానవ సమాజం వర్ధిల్లు తుందని , భవిష్యత్తులో ఇటువంటి కార్యాక్రమాలు ఇంకా జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు , గ్రామస్థులు పాల్గొన్నారు. అలాగే భువనగిరి పట్టణంలోని స్థానిక జగదేవపూర్ రోడ్డు చౌరస్తా కార్మిక సెంటర్ లొ న్యాయ సహాయ న్యాయవాది ఎ. నాగరాజు , పి.ఎల్.వి రాంబాయి , సంస్థ సభ్యులు జంపాల అంజయ్య కార్య క్రమంలో పాల్గొని భవన నిర్మాణ కార్మికులకు కార్మిక చట్టాలు , పథకాలు వివరించి , వాటికి సంబంధించిన కర పత్రాలను అందచేశారు.

ఘనంగా పాత మున్సిపల్ కార్యాలయంలో కార్మికులతో మేడే దినోత్సవ వేడుకలు

● పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్

జమ్మికుంట మే 1 (ప్రజావాణి):జమ్మికుంట పట్టణ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయంలో వద్ద ఏర్పాటు చేసిన మేడే కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు దొడ్డే సంపత్,రఘుపతి పలువురు సి ఐ టి యు నాయకులతో పాల్గొని మున్సిపల్.కార్మికులకు,కార్యాలయ సిబ్బందికి అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ అనంతరం హమాలీ సంఘం వారి ఏర్పాటుచేసిన మేడే కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కొలుగురి సురేష్ కూతడి తిరుపతి ఎగిత అశోక్.పాతకాల అనిల్ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి పొనగంటి మల్లయ్యకార్మిక సంఘం నాయకులు కార్మికులు హమాలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

యాదగిరిగుట్ట గిరిప్రదక్షిణలో పాల్గొన్న ప్రభుత్వ విప్...

● వైకుంఠ ద్వారం స్వామి వారి పాదాల వద్ద ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.
● హాజరైన ఆలయ అధికారులు సిబ్బంది అర్చకులు.
● పాల్గొన్న వేలాది మంది భక్తులు.

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 01:తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసిద్ద పుణ్య క్షేత్రమైన పంచ నారసింహుని ఆలయంలో శుక్రవారం రోజు యాదగిరి గుట్ట కొండ చుట్టూ సామూహిక గిరి ప్రదక్షిణలో తెలంగాణ ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య పాల్గొన్నారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా వైకుంఠ ద్వారం వద్ద నూతనంగా ప్రతిష్టింప జేసిన స్వామివారి పాదాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య , ఆలయ సిబ్బంది , అధికారులు , స్థానికులు వేలాది మంది భక్తులు జై బోలో లక్ష్మీ నరసింహ స్వామికి జై అంటూ భజనలు కీర్తనలు చేస్తూ సామూహిక గిరి ప్రదక్షిణ చేపట్టారు. గిరి ప్రదక్షిణ అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్యకి ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వచనాలను అంద జేశారు. ఆలయ అధికారులు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేసారు.

కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థినులకు సన్మానం

ప్రజావాణి శాయంపేట :మండలంలోని గోవిందాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులు ప్రతిభ చాటుకున్నారు పాఠశాలకు చెందిన ఏ అక్షర ఏ చందన జె రమ్యశ్రీలను జిల్లా కలెక్టర్ మేదం చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. విద్యార్థులను విద్యారంగంలో సాధించిన ప్రతిభకు గుర్తింపుగా ఈ సన్మానం అందజేయబడింది ఈ సందర్భంగా కలెక్టర్ గారు విద్యార్థునులను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని అకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు విద్యార్థినుల విజయంపై వారు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు

పదో తరగతిలో ప్రతిభ చాటిన వరుణ్‌తేజ్ కు అభినందనలు...

● రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు అభినందనలు తెలిపిన కాలనీవాసులు..

కోదాడ మే01(ప్రజావాణి): పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మోతే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న తిప్పని ఆంజనేయులు, జ్యోతిల కుమారుడు తిప్పని వరుణ్ తేజ్ అద్భుత ప్రతిభ కనబరిచాడు. వరుణ్ తేజ్ 594 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నాలుగవ ర్యాంకును కైవసం చేసుకున్నాడు. ఈ అరుదైన విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం కట్టకమ్మ గూడెం రోడ్డులోని లిఖిత హోమ్స్ కాలనీ వాసులు విద్యార్థిని, తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు మాట్లాడుతూ విద్యార్థి కష్టపడి చదివిన తీరును అభినందించి, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కిరణ్, పోకల వీరబాబు, ఉపేంద్రా చారి, రామయ్య, శ్యామ్, ఎంఎల్ఎన్ రెడ్డి, పత్తిపాక జనార్ధన్,మాజీ గ్రంథాలయ చైర్మన్ రహీం, డి వో ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలకు తూట్లు పొడిచే చర్యలు మానుకోవాలి...

- సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి.

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 01:కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలకు తూట్లు పొడిచే చర్యలను మానుకోని నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి యధా విధిగా పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున 141 వ మేడే సందర్భంగా భువనగిరి పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయం ఆవరణలో సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల ఐక్యతకు ప్రతీకగా నిలిచిన మే డే ప్రాధాన్యతను వివరించారు. కార్మికులు సాధించిన హక్కులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. 8 గంటల పని విధానం , సముచిత వేతనాలు , ఉద్యోగ భద్రత కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ , కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ , కాంట్రాక్ట్ విధానాల వల్ల కార్మికుల భవిష్యత్తు సంక్షోభంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పస్తువుల అభిలాష్ , సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ , ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు , జిల్లా కమిటీ సభ్యులు ముంతాజ్ బేగం , బాగుల వసంత , పిన్నం జగన్ , స్వామి , లక్ష్మి , నిర్మల , కొండల్ , తిరుమలేష్ , జహంగీర్ , రవి , కృష్ణ , నరసింహ తదితరులు పాల్గొన్నారు.

అడిగిన వెంటనే సాయం...

- బోడ తండా హనుమాన్ ఆలయ అభివృద్ధికి మురళి నాయక్ దాతృత్వం

చెన్నారావుపేట మే 01 (ప్రజావాణి):మాట ఇవ్వడమే కాదు.. ఆ మాటను చేతల్లో చూపించి నిజమైన ప్రజా సేవకుడిగా నిలిచారు బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్. చెన్నారావుపేట మండలంలోని చెరువుకొమ్ము తండా శివారులో గల బోడ తండా హనుమాన్ దేవాలయ అభివృద్ధికి ఆయన చేసిన తక్షణ సహాయంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళ్తే.. బోడ తండాలోని హనుమాన్ దేవాలయ అభివృద్ధి పనుల నిమిత్తం భక్తులు, స్థానిక గురుస్వాములు మురళి నాయక్ ని సంప్రదించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన, ఏమాత్రం ఆలస్యం చేయకుండా పనులు పూర్తి చేయించి తన ఉదారతను చాటుకున్నారు. దేవుడి కార్యానికి చేయి అందించడం అంటే ప్రజల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించుకోవడమేనని ఈ సందర్భంగా ఆయన నిరూపించారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, అడిగిన వెంటనే ఆచరణలో పెట్టి ఆలయ అభివృద్ధికి తోడ్పడటం ఆయన నాయకత్వ పటిమకు నిదర్శనమని గ్రామస్తులు కొనియాడారు.అడిగిన వెంటనే పనులు పూర్తి చేయించినందుకు గానూ చెరువుకొమ్ము తండా మరియు బోడ తండా ప్రజలు, గురుస్వాములు మురళి నాయక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సేవ చేసే చేతులు, భక్తి కలిగిన హృదయం ఉంటే ఏ కార్యమైనా విజయవంతమవుతుందని ఆయన చాటి చెప్పారని భక్తులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి వాంకుడోత్ జగన్, బోడ శ్రీను, శ్రీనివాస్, జటోతు సుమన్, కన్య స్వాములు బోడ రాము, బోడ కిషోర్, గ్రామ యూత్ నాయకులు బోడ వెంకన్న, మాజీ కోఆప్షన్ మెంబర్ బోడ ధంజా, బోడ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంటలో ఘనంగా మే డే వేడుకలు కార్మికుల ఐక్యతకు ప్రతీకగా ర్యాలీ

- మున్సిపల్ చైర్మన్ ములుగు దిలీప్ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానంద వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి
- హమాలీ సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు కౌన్సిలర్లు

జమ్మికుంట 1 మే (ప్రజావాణి): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్మికులు హమాలీ సంఘం కార్మికులు కలిసి మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీగా పాల్గొన్న కార్మికులు డీజే పాటలతో ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సంబరాలను జరుపుకున్నారు. కార్మికుల ఐక్యత, హక్కుల పరిరక్షణకు ఈ వేడుకలు ప్రతీకగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ములుగు దిలీప్ ప్రశాంత్ పాల్గొన్నారుజమ్మికుంట మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి కౌన్సిలర్ పాతకాల అనిల్ మున్సిపల్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి దొడ్డె రత్నాకర్ అధ్యక్షుడు దొడ్డే సంపత్ వైస్ ప్రెసిడెంట్ మోతె రమేష్ పాల్గొన్నారు. అలాగే వడ్లూరి సరోజన కొలుగూరి రాజేష్ దొడ్డ రాజేందర్ దొడ్డే రాజు గొరై స్వరూప చెరుకు రాజేశ్వరి గుల్లి సరోజన పద్మ వంటి కార్మిక నాయకులు పాల్గొన్నారు.హమాలీ సంఘం ప్రెసిడెంట్ ఎర్రబెల్లి రాజేశ్వరరావు కౌన్సిలర్లు అనిల్ సురేష్ అశోక్ ఇతర హమాలీ సంఘం నాయకులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు

విద్యార్థులను ప్రశంసించిన మంత్రి శ్రీధర్ బాబు..

రామగిరి,మన సమగ్ర ప్రజావాణి మే 01:రామగిరి మండలం బేగంపేట గ్రామంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటిన బేగంపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను శుక్రవారం ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అభినందించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల స్థాయిలో 554 మార్కులతో రామగిరి మండలంలో ప్రతిభ చాటిన బేగంపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థి శ్రీమంతుల పూర్ణచందర్ తో పాటు పాఠశాల టాపర్లుగా నిలిచిన ఇల్లందుల రాంచరణ్ 536, కొట్టే లాస్యల 531లను మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు.ఈ సందర్భంగా బేగంపేట ప్రభుత్వ పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణతకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని మంత్రి ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మండల అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో మే డే వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్...

- కార్మికులే సమాజ నిర్మాణానికి పునాది.
- దేశ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకం.
- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 01:యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శుక్రవారం రోజు నిర్వహించిన మే డే వేడుకల్లో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు బీర్ల అయిలయ్యకి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆర్టీసీ కార్మికులను సన్మానించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ కార్మికులే సమాజ నిర్మాణానికి పునాది అని తెలిపారు. వారి కష్టపడే తత్వం వల్లనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కార్మికుల హక్కులు , సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మొన్నటి ఆర్టీసీ కార్మికుల సమ్మెలో ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ కి ఘనంగా నివాళులు అర్పించారు. ఆర్టీసీ కార్మికులు ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని కొనియాడుతూ వారి సేవలు ఎప్పటికీ గుర్తుండేలా ఉంటాయని అన్నారు. దేశ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకంగా ఉంటుందని వ్యవసాయం పరిశ్రమలు నిర్మాణ రంగంలో వారి సేవలు గొప్ప వారు కార్మికుడి దేశానికి వెన్నుముక అనే భావనతో నేడు కార్మికుల దినోత్సవం జరుపుకోవడం సంతోషం అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, కార్మిక సంఘాల నాయకులు , స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధనకు పోరాటాలే మార్గం

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ పిలుపు
- ఉప్పరపల్లిలో ఘనంగా మే డే వేడుకలు

చెన్నారావుపేట మే 1 (ప్రజావాణి) :మే డే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సీపీఎం, సీఐటీయూ జెండాలను ఆయన ఆవిష్కరించి, అమరవీరులకు నివాళులర్పించారు.?అనంతరం జరిగిన సమావేశంలో మధుకర్ మాట్లాడుతూ.. ఎనిమిది గంటల పని దినం కోసం చికాగో నగరంలో కార్మికులు చిందించిన రక్తం ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మికులకు ఎనలేని స్ఫూర్తిని ఇచ్చిందన్నారు. నాటి పోరాట ఫలితంగానే నేడు కార్మికులు అనేక చట్టబద్ధమైన హక్కులను అనుభవిస్తున్నారని గుర్తు చేశారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ హక్కులను కాలరాస్తున్నాయని, వాటిని ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. కార్మిక, కర్షక పక్షాన ఎర్రజెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మంతుర్తి ఐలయ్య, కుక్కల

సతీష్, కుక్కల రాజు, గర్నపల్లి రాజు, పులి రవీందర్, గుండ్లపల్లి రాజ్ కుమార్,బరపట్ల రాజు, సమ్మెట కృష్ణ, పరికి యాకయ్య, చిలపాక బాబు, పులి సాంబయ్య, పరికి మల్లయ్య, కుక్కల రమేష్, ఎండి రాజ మహ్మద్, సమ్మెట శ్రీకాంత్, మంతుర్తి ప్రభాకర్, దుమ్మటి సురేష్, నవీన్ల బాబు, కొత్త పెల్లి స్వామి, ఊడుగుల వేణు, దీక్షిత్, ఆరెల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్ట్ సుండి పెంట కాలనీలో ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే వేడుకలు

నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు సుండిపెంట మే 1 ప్రజావాణి)అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా శ్రీశైలం ప్రాజెక్ట్ కాలనీలో ఏఐటీయూసీ (AITUC) ఆధ్వర్యంలో కార్మికులు అత్యంత ఉత్సాహంగా, ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కె. నాగిరెడ్డి గారి సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమం కార్మిక వర్గంలో నూతన ఉత్తేజాన్ని నింపింది.

ర్యాలీ మరియు జెండా ఆవిష్కరణ:

స్థానిక స్వామిరెడ్డి భవనం నుండి ప్రారంభమైన భారీ ర్యాలీ, బస్టాండ్ మీదుగా అక్కమ్మ సెంటర్, సులేమాన్ సెంటర్ మరియు స్టోర్ సెంటర్ల గుండా కొనసాగి తిరిగి స్వామిరెడ్డి భవనానికి చేరుకుంది. ఈ ర్యాలీలో కార్మికులు మేడే గీతాలాపన చేస్తూ, కార్మిక నినాదాలతో హోరెత్తించారు. అనంతరం వివిధ ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు:

జెండా ఆవిష్కరించిన వారు

జనార్దన్ రావు భవనం: ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కె. నాగిరెడ్డి గారు.

వెస్ట్రన్ కాలనీ: సీపీఐకార్యదర్శి పి. పులి రాజు గారు.

ఏపీ ట్రాన్స్‌కో ఆఫీస్: ఏఐటీయూసీ (H 64) జనరల్ సెక్రెటరీ వెంకట్ గారు.

భవన నిర్మాణ కార్మిక భవనం: ఆ సంఘం అధ్యక్షుడు ఎస్.కె. బాబు గారు జెండాలను ఆవిష్కరించారు. అనంతరంస్వామిరెడ్డి భవనంలో జరిగిన బహిరంగ సభలో K నాగిరెడ్డి గారు.P పులి రాజు SK బాబు T వెంకట్ P బాల నరసింహులు గారు మాట్లాడుతూ, "సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర వెలకట్టలేనిది. కార్మికుల హక్కుల కోసం అందరం ఐక్యంగా పోరాడాలి. ప్రభుత్వం కార్మిక చట్టాల అమలులో చిత్తశుద్ధితో వ్యవహరించి, కార్మికుల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కేలా చూడాలి" అని పిలుపునిచ్చారు ముఖ్యంగా, ఎన్.ఎం.ఆర్ (NMR) కార్మికులకు 'సమాన పనికి సమాన వేతనం' ఇప్పించడంలో ఏఐటీయూసీ చేసిన కృషి ఎంతో ఉందని నాయకులు గుర్తుచేశారుఈ పోరాట ఫలితంగా చివీ= కార్మికులకు రావాల్సిన పాత బకాయిలు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు అందుతుందని ఆయన సగౌరవంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎన్.ఎం.ఆర్ కార్మికులు, అంగన్వాడి, ఆశా వర్కర్లు, ఆటో డ్రైవర్లు, భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు, ఫోటోగ్రాఫర్లు, ఐస్ క్రీమ్ కార్మిక సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్మిక సోదరులు పాల్గొన్నారు. వేడుకల అనంతరం కార్మికులందరికీ స్వామిరెడ్డి భవనంలో భోజన ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో ఆశ అంగనవాడి మిడ్ డే మీల్స్ మహిళా సమైక్య భవన నిర్మాణ ఆటో రంగం హమాలి ఫోటోగ్రఫీ ఐస్ క్రీమ్ సంఘం నాయకులు

కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి

- అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ

ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మే డే వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు భావజాలానికి నిలయంగా ఉండి అనేక మంది నాయకులను అందించిందని తెలిపారు. తమ హక్కుల కోసం పోరాడటం కమ్యూనిస్టు భావజాలం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కార్మిక రంగంలో మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉన్నప్పటికీ, కార్మిక సంఘాలలో వారు చురుకుగా పాల్గొనడం పెరగాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రతి ఒక్కరికీ కార్మిక చట్టాల ప్రకారం హక్కులు ఉంటాయని చెప్పారు. స్వాతంత్ర్యం తర్వాత గత 80 ఏళ్లలో కార్మికుల జీవన ప్రమాణాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని, పేదరికాన్ని తగ్గించడంలో విద్య కీలక పాత్ర పోషించిందన్నారు. కుల, మత, ఆర్థిక భేదాలు లేకుండా అనేక మంది విద్య ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు.ప్రస్తుతం కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయని, ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో కార్మికులకు మెరుగైన సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎనిమిది గంటల పని విధానం కచ్చితంగా అమలు కావాలని, పని సమయం తర్వాత ఉద్యోగులను ఇబ్బంది పెట్టకూడదని, ఎవరి శ్రమనూ దోపిడీ చేయరాదని అన్నారు. ఇటీవలి కాలంలో మానవ శ్రమ విలువ తగ్గుతున్నదని, ఈ పరిస్థితి మారాలని సూచించారు. మనిషిని మనిషిగా గౌరవించినప్పుడు ప్రత్యేక కార్మిక చట్టాల అవసరం తగ్గుతుందని, "పని దైవం" అనే భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలని చెప్పారు.కార్మిక సంక్షేమ పథకాలు కచ్చితంగా అమలు కావాలని, అనర్హులకు లబ్ధి అందకుండా చూడాలని, ప్రజల సొమ్మును సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు సూచించారు.

విదేశీ ఉపాధి కోసం టామ్‌కామ్ ద్వారా భాషా శిక్షణ, స్థానిక నిబంధనలు, అవసరమైన నైపుణ్యాలు అందించి, కార్మికులకు రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లా నిరుద్యోగ యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం నైపుణ్యాలు ఉన్నవారికి ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, ఆధునిక అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించేందుకు ఏటీసీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్మిక కుటుంబాల్లో నిరుద్యోగులు టామ్‌కామ్, ఏటీసీ, డీఈఈటీ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.గత ఏడాదిలో కార్మిక శాఖ పలు కార్యక్రమాల ద్వారా 7,498 మంది కార్మికులకు రూ.35 కోట్లు 38 లక్షల విలువైన సహాయం అందించిందని వెల్లడించారు.అనంతరం 2025-26 సంవత్సరానికి సంబంధించిన కార్మిక శాఖ విజయాల పుస్తకాన్ని అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప కార్మిక శాఖ కమీషనర్ కె. విజయభాస్కర రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి యన్. మాధవి, సంబంధిత అధికారులు, వివిధ శాఖల అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంథని అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి...

- రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.
- గోదావరిలో స్వచ్ఛ జలాలు ఉండేలా చర్యలు.
- పట్టణ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి.
- ప్రభుత్వ భవనాల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి.
- మంథనిలో విస్తృతంగా పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు.

మంథని,మన సమగ్ర ప్రజావాణి మే 01:మంథని పట్టణ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు శుక్రవారం మంథని పట్టణంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.ఈ సందర్భంగా గోదావరి నదిని సందర్శించిన మంత్రి,నదిలో స్వచ్ఛమైన నీరు ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నిర్మాణంలో ఉన్న కొత్త మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించిన మంత్రి,భవన నిర్మాణంలో కొన్ని మార్పులు సూచించారు.ప్రతి గది స్పష్టంగా కనిపించేలా ఉండాలని,సమృద్ధిగా గాలి, వెలుతురు వచ్చే విధంగా నిర్మాణం చేయాలని తెలిపారు.విద్యుత్ వినియోగం సమర్థవంతంగా ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని,ప్రతి గదికి కిటికీలు ఉండాలని సూచించారు.అలాగే నిర్మాణంలో ఉన్న ఎంఆర్వో, ఆర్డీవో,సమగ్ర మండల కార్యాలయ సముదాయాలను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఎంపీడీవో కార్యాలయంలోని పాత భవనాన్ని ఐటి శాఖకు కేటాయించి పునరుద్ధరణ చేపట్టాలని మంత్రి సూచించారు.మంథనిలోని అయ్యగారి చెరువును సందర్శించిన మంత్రి,బండ్ సుందరీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని,రహదారి క్లియర్ చేసే చర్యలు తీసుకోవాలని నీటిపారుదల అధికారులను ఆదేశించారు.అలాగే టాస్క్ కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి,కొన్ని చిన్న మార్పులు చేయాలని సూచించారు.ఈ పర్యటనలో ఆర్డీవో సురేష్, ఎమ్మార్వో ఆరిఫ్ ఉద్దీన్ , మున్సిపల్ కమిషనర్ మనోహర్,అధికారులు, మున్సిపల్ చైర్మన్ వి. శ్రీనివాస్,వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి,మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న,మంథని మున్సిపల్ కౌన్సిలర్. తదితరులు మంత్రితో పాటు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

- ఘనంగా బీజేవైఎం నాయకుని వివాహం
- హాజరైన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు
- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు దిలీప్

జమ్మికుంట మే 1(ప్రజావాణి): జమ్మికుంట పట్టణం లోని దినేష్ కన్వెన్షన్ లో ఇల్లందకుంట మండలం భోగంపాడు గ్రామానికి చెందిన బీజేవైఎం నాయకుడు నర్ర మధుకర్ రెడ్డి వివాహం అంజలితో ఘనంగా జరిగిందిఈ వివాహానికి బీజేపీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు (ప్రశాంత్ కుమార్(దిలీప్) దుబ్బమల్లన్న దేవస్థానం చైర్మన్ ముద్దమళ్ళ రవి మరియు బీజేపీ శ్రేణులు, వివిధ పార్టీల నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ బీజేపీ మాజీ అధ్యక్షుడు జీడీ మల్లేష్,ఇల్లందకుంట మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డిబీజేపీ నాయకులు కొమ్ము అశోక్,ఇనుగాల రత్నాకర్,తూర్పాటి భాస్కర్ మోడెమ్ రాజు మట్ట పవన్ రెడ్డి,బూర్గుపల్లి రాము కొత్త శ్రీనివాస్ సామ వెంకట్ రెడ్డి, నాంపెల్లి సుమన్,కడెం సతీష్, ఎర్ర వెంకటేష్,బొంతల అమరేందర్,వికాస్, తాటికంటి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

రైతు ముంగిట్లో శాస్త్రవేత్త అవగాహన కార్యక్రమం

రాయపోల్ మే 1.(ప్రజావాణి): తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్త కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్వర్యంలో మెరుగైన సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని రాయపోల్ గ్రామంలోని రైతువేదికలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సిద్దిపేట మరియు వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నల వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా . సి.హెచ్.పల్లవి, కోఆర్డినేటర్ ఉశాస్త్రవేత్త, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సిద్దిపేట గారు మాట్లాడుతూ రైతు సోదరులకు ఆరు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా యూరియా వాడకాన్ని తగ్గించడం ద్వారా సాగు ఖర్చు తగ్గించుకోవచ్చునని,రసాయనాలను అవసరం మేరకు వినియోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడడం,పంట మార్పిడి పాటించడం ద్వారా స్థిర ఆదాయం పొందవచ్చునని, మార్కెట్లో లాభసాటిగా ఉన్న వరి రకాలను పండించడం, వివిధ పంటల్లో సాగునీటిని ఆదా చేసే అవసరమైన పరిజ్ఞానాన్ని, ప్రత్యామ్నాయ పంటల వివరాలను, సేంద్రీయ పద్ధతులపై అవగాహన కల్పించారు. నేల ఆరోగ్యాన్ని సంరక్షించడానికి పచ్చిరోట్ట ఎరువులైన జిలుగు, జనుము, పిల్లి పెసరను వేసుకోవాలని తెలిపారు. వచ్చే వానాకాలం సిజన్లో రైతులు వివిధ పంటలలో సాగు చేసే యాజమాన్య పద్ధతులు, వరి పంటలలో నేరుగా విత్తనాలు వెదజల్లి అధిక దిగుబడులు పొందేవిదంగా సలహాలు, సూచనలు చేయడం జరిగింది. డా. డి. శ్వేత, శాస్త్రవేత్త గారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు యూనివర్సిటీలో అభివృద్ధి చేసిన నాణ్యమైన విత్తనాలను వేసుకుంటే పురుగు తెగుళ్ళు తక్కువగా ఆశిస్తాయని అధిక దిగుబడులు పొందవచ్చునని తెలిపారు. తర్వాత మండల వ్యవసాయ అధికారి నరేష్ గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని రైతులు అందరూ సద్వినియోగం చేసుకుని సాగు ఖర్చు తగ్గించుకుని వ్యవసాయంలో శాస్త్రీయ మెలకువలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించి అన్నింటిలో ముందంజలో ఉండాలని కోరారు, రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గిస్తూ సమగ్ర వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని రైతులను కోరారు. తర్వాత హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్ గారు మాట్లాడుతూ రైతులు ఆయిల్ పామ్ పంట వేసుకోవాలని, ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వం ఇస్తున్న వివిధ రకాల (డ్రిప్, ఆయిల్ పామ్ మొక్కలపై) సబ్సిడీ గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిని రజిత, స్వర్ణలత, ప్రవీణ్, గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు, దిశా సభ్యుడు రవీందర్ రెడ్డి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు .

కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని,మన సమగ్ర ప్రజావాణి మే 01:అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా రాష్ట్ర ఐటీ,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కార్మిక సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మంథని పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద నిర్వహించిన మేడే వేడుకల్లో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.రాష్ట్ర అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని,ముఖ్యంగా మున్సిపల్ కార్మికులు పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతూ అభివృద్ధికి విశేషంగా తోడ్పడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు.అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ సమాజ పురోగతికి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.మంథని పట్టణంలో పనిచేస్తున్న కార్మికుల్లో ఇల్లు లేని వారికి గుర్తింపు ఇచ్చి, వారికి ఇందిరమ్మ ఇళ్లను అందించే ప్రక్రియను త్వరలో ప్రారంభిస్తామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 01: యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి , అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయ బద్ధంగా కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భాగంగా విశేష అలంకరణతో స్వామి , అమ్మవార్లను అలంకరించి , పుణ్య వాహచనం,ప్రతాలు , కన్యాదానం , మంగళ సూత్రధారణ ,తాలంబ్రాలు వంటి పావనమైన తంతువులను ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ పవిత్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే భక్తి భావంతో పాల్గొని ప్రత్యేక హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా విప్ ఐలయ్య మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయు రారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇటు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను , సాంప్రదాయాలను పరిరక్షించేలా దోహద పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు , పార్టీ నాయకులు , గ్రామ పెద్దలు , ఆలయ కమిటీ సభ్యులు , పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శ్రామికశక్తి అవార్డు అందుకున్న కోట రవీందర్ రెడ్డి

రామగిరి,మన సమగ్ర ప్రజావాణి మే 01 :కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా సింగరేణిలో సుదీర్ఘకాలంగా సేవలందిస్తూ, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ కార్మిక నేతగా గుర్తింపు పొందిన కోట రవీందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక శ్రామిక శక్తి అవార్డుకు ఎంపికయ్యారు.ఈ అవార్డును హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా రాష్ట్ర కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా స్వీకరించారు.ఈ సందర్భంగా కోట రవీందర్ రెడ్డి మాట్లాడుతూ...శ్రామిక శక్తి అవార్డు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ గౌరవానికి కారణమైన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్,మినిమమ్ వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు,ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహా రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్మిక రంగంలో ఇప్పటివరకు చేసిన పోరాటాలు కార్మికుల సమస్యల పరిష్కారానికి దోహదపడ్డాయని,ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే తనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ఐఎన్‌టీయూసీ కార్యకర్తలు, నాయకులు,అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

పోరాటంలో అమరులైన కార్మికుల స్ఫూర్తితో మేడే ఉత్సవాలు

- చికాగో అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలి
- సిపిఎం మండల కార్యదర్శి చెల్పూరి రాము

జమ్మికుంట మే 1(ప్రజావాణి):ఇల్లంతకుంటఅమెరికాలోని చికాగో నగరంలో 140 సంవత్సరాల క్రితం జరిగినటువంటి కార్మికుల సమస్యలపై 8 గంటల పని విధానం అమలు చేయాలని కార్మికులందరూ శాంతియుతంగా నిర్వహిస్తున్న సభపై పోలీసులు విరుచుకుపడి కాల్పులు జరిపి ఆరుగురు కార్మికులను పొట్టన పెట్టుకున్నారు. ఆ పోరాటంలో అమరులైన కార్మికుల స్ఫూర్తితో మేడే ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని అదే స్ఫూర్తితో ఇక్కడ కూడా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు చేసి ప్రజా ఉద్యమాలు నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం మండల కార్యదర్శి చెల్పూరి రాము అన్నారు ఈరోజు ఇల్లంతకుంట మండల కేంద్రంలో మే డే ఉత్సవాల సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం రాము మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నయా ఉదార విధానాలతో కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని దీనికి నిదర్శనమే 29 కోడ్ లుగా ఉన్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చారని ఈ యొక్క లేబర్ కోడ్ లు కార్మికులను శ్రమ దోపిడీ చేసి కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలికే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు దేశంలోని కార్మికులందరికీ సమాన వేతనాలు అమలు చేసి ఇప్పుడున్న ధరలకు జీతాలు పెంచాలని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తుందని ఇక్కడ కూడా కార్మికుల యొక్క చట్టాలను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారుదేశంలో కార్మికులందరికీ వారి యొక్క పనిపై చట్టబద్ధత లేదని చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు ప్రతి ఒక్క రంగంలో కార్మికులే నష్టపోతున్నారని కావున కార్మికులందరూ హక్కుల కోసం మే డే స్ఫూర్తితో పోరాడాలని పేర్కొన్నారువంతడుపుల మల్యాల శ్రీరాములపల్లిసీతంపేట సిరిసేడు ఇల్లంతకుంట సిఐటియు జెండా ఆవిష్కరణ ఈ కార్యక్రమంలో కొత్తూరు మల్లయ్య తిప్పరపోయిన శ్రీకాంత్ జముఖం వెంకన్న గురుకుల కట్ట స్వామి రావుల ఎల్లయ్య సారయ్య శ్రీనివాస్ తిరుపతి రమేష్ శీను సంపత్ లక్ష్మయ్య కొమరయ్య రవీందర్ అశోక్ ఐలయ్య జంపయ్య రాజు అనిల్ మొగిలి కిరణ్ పాల్గొన్నారు

కూనవరంలో ఘనంగా 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ

ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం మే 1 :పోలవరం జిల్లా రంపచోడవరం: నియోజకవర్గంలోని కూనవరం మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం సందడిగా సాగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు పింఛన్లను నేరుగా అందజేశారు.ముఖ్య అతిథులు: ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు యడవల్లి భాస్కర్ రావు డిప్యూటీ ఎంపీడీవో లిజగన్నాథం, మరియు కూటమికి చెందిన పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.కార్యక్రమ విశేషాలు: వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు మరియు దివ్యాంగులకు అతిథుల చేతుల మీదుగా పింఛన్ సొమ్మును పంపిణీ చేశారు .సమయానికి ఆర్థిక సాయం అందడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లను భారీగా పెంచి, పేదల పక్షాన నిలబడింది. యడవల్లి భాస్కర్ రావుటీడీపీ మండల అధ్యక్షులు ప్రభుత్వ లక్ష్యం:ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందని, ప్రతి నెలా ఒకటో తేదీనే లబ్ధిదారుల ముంగిటకే పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పింఛన్దారులు, కూటమి కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహా వైభవంగా శ్రీ పార్వతి మరకత రాజరాజేశ్వర స్వామి దివ్య ప్రతిష్ట మహోత్సవం.

కొండాపూర్ మే 01 ప్రజా వాణి:మండలంలోని మల్కాపూర్ గ్రామంలో శ్రీ పార్వతి మరకత రాజరాజేశ్వర స్వామి దివ్య ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవాన్ని బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి గారు శాస్త్రోక్తంగా ప్రతిష్టాపన చేసి విజయవంతంగా పూర్తి చేశారు.గత ఐదు రోజులుగా కొనసాగిన ఈ ప్రతిష్ట కార్యక్రమాల్లో భాగంగా వివిధ పూజా కార్యక్రమాలు, చండీ హోమం, క్షీరాధివాసం వంటి విశేష కార్యక్రమాలను సిద్ధాంతి గారు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి వేలాదిగా భక్తులు తరలివచ్చి పాల్గొని స్వామివారి కృపను పొందారు.మహోత్సవం చివరి రోజు అయిన శుక్రవారం నాడు ఆలయంలో విశేషంగా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడా లేని విధంగా 18 ఇంచుల మరకత శివలింగాన్ని ప్రతిష్టించడం విశేష ఆకర్షణగా నిలిచింది. అలాగే నంది విగ్రహం, ధ్వజస్తంభం, గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టలు కూడా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్ధాంతి గారు మాట్లాడుతూ, తాను నిర్వహించిన 235వ ఆలయ ప్రతిష్ట మహోత్సవం ఇదని, ఈ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయిందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు విటల్ ,గ్రామ సర్పంచ్ అనిల్, మాజీ సర్పంచ్ భాగ్యవతి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పవన్ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ ప్రవీణ్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ మహోత్సవం మల్కాపూర్ గ్రామ చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టంగా నిలిచింది.

ముల్లూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది

ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం మే. 1. :పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కునవరం మండలం కూటూరు గ్రామపంచాయతీ ముల్లూరు గ్రామం ఈరోజు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లో భాగంగా సచివాలయం సిబ్బందితో కలిసి పెన్షన్ ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కోశాధికారి సోమక సత్యనారాయణ గ్రామ కమిటీ అధ్యక్షులు సోడె నాగేశ్వరావు ప్రధాన కార్యదర్శి సేలం సుబ్బారావు సొసైటీ డైరెక్టర్ సేలం సత్యం తెలియజేసిన నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

ఈ నెల 3 తేదీన పలాస మండల సర్వ సభ్య సమావేశం

- ఎంపీటీసీలు ,అధికారులు హాజరు కావాలని ఎంపిడిఓ వసంత కుమార్ కోరారు

పలాస ప్రజావాణి ప్రతినిధి :పలాస మండల సర్వ సభ్య సాధారణ సమావేశం ఈ నెల 3 తేదీన జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి. వసంత కుమార్ తెలిపారు.ఎంపీపీ ఉంగ ప్రవీణ్ అధ్యక్షతన జరుగు సమావేశానికి అందరూ హాజరు కావాలని ఆయన కోరారు..

బుద్ధుని మార్గదర్శకాలే ప్రపంచానికి దిక్సూచి.

- రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు.

రాయపోల్. మే 1.(ప్రజావాణి):గౌతమ బుద్ధుడు అందించిన శాంతి, అహింస, సత్యం, మానవత్వ సందేశాలు, మార్గదర్శకాలే సమాజానికి దిక్సూచి అని సిద్దిపేట్ జిల్లారాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో గౌతమ బుద్ధుడు 2570 జయంతిని పురస్కరించుకుని గౌతమ బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి బుద్ధ పూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధుని బోధనలు నేటి సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రేమ, కరుణ, సామరస్యం వంటి విలువలు మనుషుల మధ్య పెంపొందినప్పుడే సమాజంలో శాంతి నెలకొంటుందని తెలిపారు. “వైరాన్ని ప్రేమతోనే జయించగలం” అనే బుద్ధుని సందేశం ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.మనిషి బాధల మూలం గత జ్ఞాపకాలు, భవిష్యత్తు ఆందోళనలేనని, బుద్ధుడు బోధించినట్లుగా వర్తమానంలో జీవించడం ద్వారా మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని ఆయన అన్నారు. యువత ముఖ్యంగా ధ్యానం, సత్యం, అహింస వంటి విలువలను అలవర్చుకుని మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు. బుద్ధుని ఆశయాలను కొనసాగించాలని సంకల్పించారు. బుద్ధుని జ్ఞాన వెలుగు ప్రతి మనిషి జీవితాన్ని సన్మార్గంలో నడిపించాలని ఆకాంక్షిస్తూ, సమాజంలో ప్రేమ, శాంతి విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవీన్, శ్రీకాంత్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను హరిస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

- సింగరేణి కార్మిక సంఘం సీఐటీయు.

గోదావరిఖని,మన సమగ్ర ప్రజావాణి మే 01సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయు ఆర్జీ టూ ఏరియా కార్యాలయంలో 140వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు బానోత్ వినయ్ అధ్యక్షతన అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మేడే జెండాను ఆవిష్కరించిన ఏరియా సెక్రెటరీ కుంట ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.... చికాగో అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న 8 గంటల పని దినానికి నేడు తీవ్ర ముప్పు పొంచి ఉందని హెచ్చరించారు.12 గంటల పని దినం,కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 'ఆక్యుపేషనల్ సేఫ్టీ అండ్ హెల్త్ కోడ్-2020' ద్వారా కార్మికులతో 12 గంటల వరకు పని చేయించుకునే వెసులుబాటును కల్పించడం అత్యంత దుర్మార్గమని,దీనిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జీవోల వైఖరితో కేవలం పెట్టుబడిదారుల లాభాల కోసం 8 గంటలకు బదులు 10 గంటల పనిని ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన జీవో నెంబర్ 282 వంటి వాటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.శ్రమ దోపిడీకి పరాకాష్టగా ఇన్ఫోసిస్ నారాయణమూర్తి,ఎల్,టి సుబ్రహ్మణ్యం వంటి కార్పొరేట్ శక్తులు వారంతపు సెలవులు లేకుండా 18 గంటల వరకు పనిచేయాలని కోరడం ఆధునిక బానిసత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. కార్మికులకు రక్షణ కవచాలుగా ఉన్నటువంటి 44 చట్టాలను ఈ 4 లేబర్ కోడ్స్ చేయడంవల్ల కార్మికులకు కనీస వేతనం, పీఎఫ్,ఈఎస్ఐ వంటి సౌకర్యాలు దూరం కావడమే కాకుండా,పర్మనెంట్ ఉద్యోగాల స్థానంలో ఎఫ్.టి.ఇ,ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ నియామకాలతో ఉద్యోగ భద్రత కరువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఉల్లి మొగలి, శ్రీహరి,మంద భూమయ్య, లక్ష్మీరాజం, వినేష్,తిరుపతి,శివకుమార్,రమేష్,శ్రావణ్,రాకేష్, లక్ష్మీనారాయణ, రాములు,రవీందర్,రాజు, ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

కొండ లోగాములో మేడే కార్యక్రమం జరిగింది

- హాజరైన రైతుకూలీ సంఘము నేత కోనేరు రమేష్

పలాస ప్రజావాణి ప్రతినిధి :శ్రీకాకుళం జిల్లా మందస మండలం లోని కొండ లోగా ము గ్రామములో మేడే వేడుకలు జరిగాయి..ఈ సందర్భంగా రైతుకూలీ సంఘము రాష్ట్ర నేత కోనేరు రమేష్ మాట్లాడుతూ కార్మికుల పోరాటాల్లో నుంచి పుట్టింది మేడే అని ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనేరు రమేష్ అన్నారు. 140 వ మే డే సందర్భంగా శ్రీకాకుళం జిల్లా మందస మండలం కొండలోగాం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మే డే జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం కోశాధికారి కోనేరు రమేష్ మాట్లాడుతూ సర్వసంపదలు సృష్టించేది శ్రామిక వర్గం... శ్రమ జీవులు ప్రపంచ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చాటారు. 8 గంటల పని హక్కు కోసం అనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు సాధించారు. తమ హక్కుల సాధన కోసం వందలాది మంది ప్రాణాలర్పించారు. 1886 మే 3వ తేదీన చికాగో లోని హే స్క్వేర్ వద్ద పోలీసు కాల్పుల్లో ఒక వైపు రక్తం చిందుతుంటే మరోవైపు ఆ రక్తంలో తడిచిన ఎర్రబట్టను తమ జెండాగా పైకెత్తి చూపారు. కార్మికవర్గ త్యాగం అంటే అది. కార్మిక హక్కులు, పోరాటాలు, త్యాగం తోనే సాధించుకుంటాం.పారిశ్రామిక విప్లవం ప్రారంభ దినాల్లో శ్రామికులు బానిసలవలే పని చేసేవారు. కార్మికులు రోజుకు 16 నుంచి 20 గంటల వరకు పని చేసేవారు. 19వ శతాబ్దం ప్రారంభం నుంచి కార్మికులు తిరుగుబాట్లు ప్రారంభించారు. ఆనాడు కార్మికులకు ఎటువంటి భద్రత గాని, సౌకర్యాలు గాని వుండేవి కాదు. ఫ్యాక్టరీల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మృగ్యం. కార్మికులకు యంత్రాల నుండి రక్షణ లేదు. తరచుగా ప్రమాదాల కు గురై మరణించేవారు. కార్మికులు అమానుష శిక్షలకు గురౌతుండేవారు.కార్మికులు తమ పీడనకు వ్యతిరేకంగా యంత్రా లను ధ్వంసం చేసేవారు.ఈ విధ్వంసకాండ బ్రిటన్లో ప్రారం భమైంది. యంత్రాలను విచ్ఛిన్నం చేసేవారికి మరణశిక్ష విధిస్తూ బ్రిటన్లో చట్టం చేయబడింది. ఈ దుస్థితి నుంచి బయట పడడానికి పోరాటం సల్పడం ఒక్కటే మార్గమని కార్మిక వర్గం అర్థం చేసుకుంది. కార్మిక వర్గం చైతన్యవంతంగా వున్న దేశాల్లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం ప్రారంభమైంది. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో కార్మికులు సంఘాలను నిర్మించుకొని పోరాటాలు సాగించారు. ట్రేడ్ యూనియన్ల మహత్తర శక్తిని చూసి పాలకులు హడలెత్తిపోయారు. ట్రేడ్ యూనియన్లు నిర్మించుకోవడం చట్ట విరుద్ధమని పాలకులు ప్రకటించారు.ట్రేడ్ యూనియన్లను నిషేధిం చారు.అయినా ట్రేడ్ యూనియన్ల నిర్మాణం వేగంగా సాగింది. 1848లో కార్ల్మార్క్స్ 'కమ్యూనిస్టు ప్రణాళిక'లో 'ప్రపంచ కార్మికులారా ఏకం కండి'అని పిలుపునిచ్చారు. 1871లో ఏర్పడిన మొదటి కార్మికవర్గ రాజ్యం ఫ్రాన్స్లో కార్మికవర్గ పోరాటాల ఫలితమే ప్యారిస్ కమ్యూన్ అని ఆయన తెలిపారు. కానీ ఆ భారతదేశంలో నరేంద్ర మోడీ ఆవలంబిస్తున్న విధానాలను కార్మికుల త్రిప్పికొట్టాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, గిరిజన శ్రమశక్తి సంక్షేమ ప్రధాన కార్యదర్శి సవర నర్సింగరావు, సవర మాధవరావు, శాంతారావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల పరిరక్షణ కోసం మే డే స్ఫూర్తితో ఐక్య ఉద్యమాలను నిర్మిద్దాం

- అసంఘటిత రంగ కార్మికులకు పని భద్రత ద కల్పించాలి.హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.
- ఔట్సోర్సింగ్,కాంట్రాక్ట్ రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.
- అంగన్వాడీలు, గ్రామపంచాయతీ వర్కర్స్,ఆశాలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇస్తూ, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.
- పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు
- గరిడేపల్లి మండలంలో సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

గరిడేపల్లి ప్రజావాణి మే 1 :కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తూ, నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని, దీనికి వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో కార్మికులు ఐక్య ఉద్యమాలను నిర్వహించి,పోరాడి సాధించుకున్న తమ హక్కులను పరిరక్షించుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు కార్మికులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గరిడేపల్లి మండల కేంద్రంలో ఏఐటీయూసీ సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 141 సంవత్సరాల క్రితం,కార్మికులు 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా అమెరికా నడిబొడ్డున ఉన్న చికాగో నగరంలో కార్మికులు, శ్రామికులు విరోచితంగా పోరాటం చేసి, కొంతమంది కార్మికులు తమ ప్రాణాలను అర్పించి పోరాటం చేసిన ఫలితం గానే, ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకున్నారని , ఆ విజయానికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఈ రోజున మేడే దినోత్సవం జరుపుకుంటూ ఆ రోజున అమరులైన కార్మికులను స్మరించుకుంటూ మేడే దినోత్సవం జరుపుకుంటు న్నామని ఆయన అన్నారు.దీనిని స్ఫూర్తిగా తీసుకొని ప్రపంచం లోని కార్మికులందరూ కూడా ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో కార్మికులలో చైతన్యం వచ్చి శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేయడం మొదలైందని ఆయన అన్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను 44 కార్మిక చట్టాలు అతి ముఖ్యమైన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వ్యాపార వర్గాలైన పెట్టుబడిదారులకు, పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులు తెచ్చిందని,ఈ కోడల వల్ల కార్మికులను పని గంటలను, పెంచి 8 గంటలు కాకుండా 10నుండి 12గంటల వరకు,పనిచేయించుకొని యజమాన్యాలు కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆయన అన్నారు ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే అంగన్వాడి టీచర్, ఆయాల,ఆశాల జీతాలను 26 వేల రూపాయలు చేస్తూ, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య,ఏఐటీయుసీ జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి,ఏ ఐ టి యు సి మండల అధ్యక్షులు బెజ్జం రమేష్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు యడవల్లి వెంకటేశ్వర్లు,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి,పోకల ఆంజనేయులు, గోవిందు, నఫిసాహెబ్ , చింతలచెర్వు పుల్లయ్య, కట్టా నర్సింహారావు, బక్కయ్య, ఏఐటీయూసీ నాయకులు యడవల్లి వెంకన్న, ఉల్లేందుల సాయి,భవన నిర్మాణ కార్మిక నాయకులు జి హుస్సేన్, నిమ్మల సైదులు,శ్రీను, యాట సైదులు,నకిరేకల్ రవి, నాగార్జున,కనకయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కాకరవాయి గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు.

- పార్టీ జెండా ఆవిష్కరించిన గ్రామ కార్యదర్శి భూక్య శ్రీనివాస్, సహాయ కార్యదర్శి జిల్లా వెంకన్న.

తిరుమలాయపాలెం,ప్రజావాణి, మే 1:ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలం కాకరవాయి గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే)ను పురస్కరించుకొని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దంతాల బాలరాజు అధ్యక్షతన గ్రామ కార్యదర్శి భూక్య శ్రీనివాస్, సహాయ కార్యదర్శి జిల్లా వెంకన్నలు పార్టీ జెండాను ఆవిష్కరించారు..ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్మికులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్మికుల ఐక్యతను చాటారు.కార్యక్రమం ప్రారంభంలో సిపిఐ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్మికుల పోరాట చరిత్రను స్మరించారు. అనంతరం కార్మిక హక్కులు, సామాజిక న్యాయం, సమాన వేతనాల కోసం సాగిన ఉద్యమాల ప్రాధాన్యంపై మాట్లాడారు. కార్మికులు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, వారి శ్రమకు తగిన గౌరవం, భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దంతాల బాలరాజు మాట్లాడుతూ.. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటం అవసరమని అన్నారు. రైతు సంఘం సీనియర్ నాయకులు కొండ సోమయ్య, బండారు పుల్లారెడ్డి, అబ్బురాములు వెంకన్న మాట్లాడుతూ.. రైతు-కార్మికుల ఐక్యతతోనే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని తెలిపారు.గ్రామ సిపిఐ సలహాదారుడు వీరబోయిన మధు, మాజీ వార్డు సభ్యులు నల్లగట్టు సామేలు, నల్లగట్టు రవి, అన్నం వెంకట్ రెడ్డి, నల్ల గట్టు జనర్దన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూక్యా విజయ్, భూక్య వినయ్,మండలి సైదులు, తవడబోయిన రాములు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం హక్కులకై పోరాడాలి..

● ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు జుత్తు వీరాస్వామి పిలుపు

పలాస ప్రజావాణి ప్రతినిధి : మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కులకై పోరాడాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) జిల్లా ఉపాధ్యక్షులు జుత్తు. వీరాస్వామి పిలుపునిచ్చారు. పలాస మండలం చిన్న నీలావతి గ్రామంలో శుక్రవారం మేడే సందర్భంగా అరుణ పతాకాన్ని చింతల నాయుడు చెరువు వద్ద ఉపాధి హామీ కార్మికుల వద్ద ఎగరవేసారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ 140 సంవత్సరాల కిందట చికాగో నగరంలో కార్మికుల చిందించిన రక్తమునుండి ఎర్రజెండా ఉద్భవించిందని అన్నారు. ప్రపంచ కార్మిక వర్గానికి ఎర్రజెండా అండగా నిలబడ్డది.కార్మిక వర్గం ఎర్రజెండా పట్టుకుని తమ హక్కుల కోసం నిరంతరం పోరాడారు. ఆ పోరాటాల ఫలితమే ఎనిమిది గంటల పని దినం వచ్చింది. ఈరోజు మళ్లీ మోడీ పాత రోజుల్లోకి తీసుకుపోతున్నాడు. 12 గంటలు పని విధానం కొనసాగించుతున్నాడు. రాష్ట్రంలో చంద్రబాబు సర్కార్ 12 గంటల పని దినాన్ని తీసుకువచ్చాడని విమర్శించారు. 40 కార్మికుల చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోట్లు తీసుకువచ్చి కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారు .ఈ దేశంలో ఉన్న కోట్లాదిమంది అసంఘటితనంగా కార్మికుల సమస్యలు ఈ రోజుకి అపరిస్కృతంగా ఉన్నాయి. కార్మిక వర్గం తమ సమస్యల

పరిష్కారం కావాలంటే ఎర్రజెండా పట్టుకొని మేడే అమరులు ఇచ్చిన స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు ఈ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు మాట్లాడుతూ గనులలో కార్మానాలలో తమనెత్తురు చిందించి సమస్త మానవాళికి కావలసిన ఉత్పత్తుల అందిస్తున్న కార్మిక వర్గం అనేక కష్టాల్లో ఉంది కార్మికుల రక్త మాంసాలను దోపిడి పాలకవర్గం యాజమాన్యం పీల్చుకు తింటున్నారు కార్మిక వర్గం తమ హక్కుల కోసం జీతభత్యాల కోసం జీవించే హక్కు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు పోరాడితే పోయేదేమీ లేదు బానిసంకళ్ళ తప్పని పోరాటాల ద్వారానే కార్మిక వర్గం తమ హక్కులు సాధించుకున్నదని చరిత్ర చెబుతుందని తెలిపారు పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిల.వినోద్ కుమార్ మాట్లాడుతూ మేడేను పాలకవర్గాల పండగ గా మారుస్తున్నారు.

మేడే అంటే శుభాకాంక్షలు తెలపడం స్వీట్లు పంచడం కాదు చరిత్రలో కార్మిక వర్గం అనేక పోరాటాల ద్వారా తమ హక్కుల సాధించింది హక్కుల సాధనకు అనేక త్యాగాలు చేసిందని ఆ త్యాగాల గుర్తుగానే మేడే.మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం ఎనిమిది గంటల పని దినం కోసం ఉపాధి హామీ పథకం యధావిధిగా అమలు చేయాలి 600 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలి 200 రోజులకు తగ్గకుండా పని కల్పించాలని డిమాండ్ చేశారు నిరుద్యోగం దేశంలో పెరిగిపోతుందని ఆవేదం చెందారు అరుణోదయ సంస్కృతిక సమైక్య జిల్లా అధ్యక్షులుసోర్ర. రామారావు వంకల పాపయ్య , పుచ్చ వీరాస్వామి రామారావు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీ భద్రకాళీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు..

టెక్కాల్ మే 1 (మన ప్రజావాణి) ఈనెల 2వ తేది నుండి 9వ తేది వరకు టెక్కాల్ మండల పరిధిలోని బొడ్డుట్టపల్లి గ్రామ శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్స వాలు జరుపనున్నట్లు ఆలయ కమిటీ చైర్మెన్ ఉప్పు బస్వరాజ్ పాటిల్, గ్రామ సర్పంచ్ అవినాష్ కుమార్ తెలిపారు. 2 తేది శనివారం అగ్నిగుండాలు, 3వ తేది ఆదివారం శ్రీభద్రకాళీ సమేత వీరభద్ర స్వాముల కళ్యాణోత్సవం, 4వ తేదిన గ్రామ దేవతలకు బోనాలు.5 వతేదిన బండ్లు. 6 తేదిన కుస్తీలు, 7 తేదిన రథోత్సవం. 8వ తేదిన లంకదహనం, 9వ తేదిన పాచిబండ్లు తిరుగుట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ముఖ్యంగా ఈసారి గుట్టపై ఆలయ ఆవరణంలో కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై జాతర మహోత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు. బ్రహ్మోత్సవాలకు వచ్చి పోయో భక్తులు అన్ని సౌకర్యాలను సమకుర్చినట్లు చెప్పారు. భక్తులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. జాతర మహోత్స వాలల్లో ఎలాంటి ఆవంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు పటిష్టంగా ఉంటుందన్నారు.

నాలుగు లేబర్ కోడ్లును రద్దు చేయాలి

● ఉపాదీ హామీ పథకాన్ని చట్ట పరిధిలో ఊంచాలి.
● మేడే సందర్భంగా పిలుపు నిచ్చిన లిబరేషన్ నేత మద్దిల మల్లేశ్వరరావు

పలాస ప్రజావాణి ప్రతినిధి :నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి, ఉపాధి హామీ పథకానికి చట్ట బద్దత ప్రభుత్వం కల్పించాలని సీపీఐ ఎం ఎల్ లిబరేషన్ సీనియర్ నేత మద్దిల మల్లేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఈ మేరకు కాశీబుగ్గ పలాస, కోసంగిపురం జంక్షన్ వద్ద శ్రామిక ప్రజల సామాజిక భవనం వద్ద 140ల మేడే వేడుకలం ఘనంగా నిర్వహించికోవడం జరిగింది. కార్మిక వర్గ పతాకాన్ని సీనియర్ నాయకులు కామ్రేడ్ మద్దిల మల్లేశ్వరరావు చేతులుగా మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కమిటీ సభ్యులు తామాడ సన్యాసిరావు, మద్దిల రామారావు, ఎఐసిసిటియు జిల్లా నాయకులు కుత్తుం దుష్యంత్, పి. నాగేశ్వరావు, కె. లోకనాదం, యమ్ వెంకటరావు, పి. అప్పారావు, వి. అప్పయ్య, పాపయ్య, నారాయణ, జగదీష్, తదితరులు తాఫీ మేస్త్రి సంఘనాయులు, ఉపాదీ కార్మికులు మరియు మహిళలు పాల్గొన్నారు. కామ్రేడ్ మద్దిల మల్లేశ్వర రావు మాట్లాడుతూ.. రోజున గత నెల 1న మోదీ ప్రభుత్వం అమలు చేసిన కొత్త కార్మిక చట్టాల తరువాత వచ్చిన తొలి అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం, అంటే మే డేను ఆచరిస్తున్నాం. కార్మిక హక్కుల నాణ్యతను పెంచడం, వాటి పరిధిని విస్తరించడం, మరియు కార్మిక చట్టాల అమలును మెరుగుపరచడం బదులు, ఈ కొత్త కోడ్లు భారత కార్మికుల విస్తృత వర్గాలను ఒక విధమైన కార్పొరేట్ జంగిల్ రాజ్‌కు లోబరుస్తున్నాయి---అంటే ప్రభుత్వం అమలు చేస్తున్న యజమానుల నియంతృత్వం. ఎనిమిది గంటల పని దినం ఇకపై సాధారణ హక్కు కాదు; కాంట్రాక్ట్ పనులు, గిగ్ ఆర్థిక వ్యవస్థలో అది క్రమంగా ఒక విలాసంగా మారుతోంది. పని గంటలు పెరిగినా అదనపు వేతనం ఉండదు; అది కేవలం అధిక దోపిడీకి దారితీస్తుంది. యూనియన్ల ఏర్పాటు ఇప్పుడు మరింత కష్టమైంది,సామూహిక చర్చల శక్తి బలహీనపడింది, యజమానులు సులభంగా ఉద్యోగులను తొలగించే అధికారాన్ని పొందుతున్నారు.ఈ కొత్త "బానిసత్వ చట్టాల" అమలు అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా వచ్చిన ఆకస్మిక ఆర్థిక సంక్షోభం తో కూడిన కాలంలో జరిగింది. ఇంధన సంక్షోభం వల్ల అనేక సంస్థలు కార్యకలాపాలను తగ్గిస్తున్నాయి లేదా మూసివేస్తున్నాయి. గుజరాత్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుండి వలస కార్మికులు మళ్లీ తమ స్వస్థలాలైన ఉత్తరప్రదేశ్, బీహార్, ఒడిశా, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్‌లకు తిరిగి వెళ్తున్నారు. ఎన్‌సిఆర్ ప్రాంతంలో మరియు దేశవ్యాప్తంగా పరిశ్రమల కేంద్రాల్లో కాంట్రాక్ట్ కార్మికుల భారీ

నిరసనలు జీతాల పెంపు కోసం జరుగుతున్నాయి. అత్యల్ప వేతనాలు పొందుతున్న మరియు అసురక్షిత పరిస్థితుల్లో ఉన్న కార్మికులు జీవన పోరాటం కోసం లేచివస్తున్నారు. కానీ యూపీ లోని "డబుల్ ఇంజిన్" ప్రభుత్వం ఈ నిరసనలను "దేశద్రోహ కుట్ర"గా పేర్కొంటోంది. కార్మికుల కోసం పోరాడుతున్న కార్యకర్తలను "మాస్టర్‌మైండ్స్" అంటూ అరెస్టు చేస్తున్నారు. రైతు ఉద్యమంపై ప్రభుత్వం దాడి చేయడానికి వెనుకంజ వేసినప్పటికీ, కార్మిక ఉద్యమాలను అణచివేయడానికి బలప్రయోగం చేస్తోంది. అంతర్జాతీయ కార్మిక వర్గం దశాబ్దాల పాటు పోరాటాలు చేసి, గొప్ప త్యాగాలు చేసి, ప్రాథమిక కార్మిక హక్కులను సాధించింది. ఎనిమిది గంటల పని దినం అనేది కాపిటలిస్ట్ వ్యవస్థ ఇచ్చిన వరం కాదు; అది తీవ్ర పోరాటాల ఫలితం. 1886లో చికాగో హేమార్కెట్ సంఘటనలో కార్మిక నాయకుల త్యాగం ప్రపంచ కార్మిక ఉద్యమాలకు ప్రేరణనిచ్చింది. 1864లో కార్ల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఎంగెల్స్ నాయకత్వంలో స్థాపించబడిన మొదటి అంతర్జాతీయ కార్మిక సంఘం కూడా ఈ ఉద్యమానికి బలం చేకూర్చింది. 1889 నాటికి మే డేను అంతర్జాతీయ కార్మికుల దినోత్సవంగా గుర్తించారు.భారతదేశంలో కూడా ఎనిమిది గంటల పని దినం కోసం పోరాటం అదే సమయంలో ప్రారంభమైంది. రైల్వేలు,వస్త్ర పరిశ్రమలలో కార్మికులు సమ్మెలు చేపట్టి యూనియన్లు ఏర్పరచుకున్నారు. 1918లో మద్రాస్ లేబర్ యూనియన్,

1920లో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ స్థాపించబడ్డాయి. 1881 ఫ్యాక్టరీ చట్టం నుండి 1923 వర్క్‌మెన్స్ కాంపెన్సేషన్ చట్టం, 1926 ట్రేడ్ యూనియన్ చట్టం వరకు వచ్చిన కార్మిక చట్టాలు ఈ పోరాటాల ప్రభావంతోనే రూపుదిద్దుకున్నాయి. 1930లు, 1940ల్లో కమ్యూనిస్ట్ పార్టీ, అంబేద్కర్ యొక్క ఇండిపెండెంట్ లేబర్ పార్టీ, అలాగే కాంగ్రెస్‌లోని వామపక్ష ప్రభావంతో ఈ ఉద్యమం మరింత బలపడింది.ఇప్పుడు కొత్త కార్మిక చట్టాలు, కార్మిక వ్యతిరేక అణచివేత, మరియు కమ్యూనిస్టులపై దాడులతో ప్రభుత్వం భారత కార్మిక ఉద్యమం సాధించిన చారిత్రక విజయాలను వెనక్కి తిప్పడానికి ప్రయత్నిస్తోంది. ఈ ప్రయత్నాన్ని విఫలం చేయడానికి విప్లవ కమ్యూనిస్టులు కాంట్రాక్ట్ కార్మికులు, యువత, మహిళా కార్మికులు, రైతులు, విద్యార్థులను ఒక బలమైన రాజకీయ ప్రవాహంగా ఏకం చేయాలి. స్వాతంత్ర్య పోరాట కాలంలో హిందుత్వ శక్తులు బ్రిటిష్ వలస పాలనతో కలిసినట్లే, నేటి పరిస్థితుల్లో మోదీ ప్రభుత్వం మరియు ఆర్ఎస్ఎస్ అమెరికా–ఇజ్రాయెల్ ప్రభావానికి లోబడుతున్నట్లు కనిపిస్తోంది. కార్మిక హక్కుల కోసం పోరాటం ఒక శక్తివంతమైన ఫాసిజం వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమంగా మారి, భారతదేశాన్ని కొత్త స్వాతంత్ర్య దశలో ముందుకు తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు...

భూమిని కాజేయాలని చూశాడు కటకటాల పాలయ్యాడు

● రెండేళ్ల తర్వాత కోర్టుకు రిమాండ్ చేసిన పోలీసులు

జమ్మికుంట, మే 01 (ప్రజావాణి):జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ఆకినపల్లి మురళీధర్ అనే వ్యాపారి గతంలో రెండేళ్ల క్రితం జమ్మికుంట పట్టణానికి చెందిన పచ్చిమట్ల శ్రీనివాస్ అనే వ్యక్తిది కొంత భూమిని కాజేయాలని చూశాడు. అందుకు తగ్గట్టుగా గతంలో పనిచేసిన ఎమ్మార్వో భాస్కర్ రావు సంతకాలను ఫోర్జరీ చేసి.. ఆ భూమి తనదని నిరూపించడానికి ప్రయత్నం చేశాడు. ఈ విషయంపై సంబంధిత బాధితుడు పచ్చిమట్ల శ్రీనివాస్ సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) ద్వారా దరఖాస్తు చేసుకొని.. తనకు కావలసిన సమాచారం పొందే విషయంలో తనకు అన్యాయం జరిగిందని. తన భూమిని ఆకినపల్లి మురళీధర్ అనే వ్యక్తి అక్రమంగా ఫోర్జరీ సంతకం చేసి కాజేయాలని చూస్తున్నాడని కమిషనర్ ఆఫ్ పోలీస్, కరీంనగర్ కి మార్చ్ 14, 2024 సంవత్సరంలో ఫిర్యాదు చేయడంతో.. దానిపై స్పందించిన సిపి పూర్తిస్థాయిలో విచారణ చేయాలని జమ్మికుంట పోలీసులను రెండేళ్ల క్రితం ఆదేశించడంతో.. అప్పటి సిఐ వరగంటి రవి కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించారు. ఎట్టకేలకు పూర్తిస్థాయిలో సంబంధిత ఆ.. తాసిల్దార్ సంతకం చేసినటువంటి కాయితాన్ని ఫోర్జరీగా తేల్చి అధికారులు ఈనెల 28 మంగళవారం రోజున ఫోర్జరీ సంతకాలతో ఇతరుల భూమిని కాజేయాలని చూసిన ఆకినపల్లి మురళీధర్ ని కోర్టుకు తరలించడంతో.. న్యాయస్థానం అతడు చేసిన కేసును పరిశీలించిన న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు తెలిసింది. రెండు సంవత్సరాల తర్వాత అతనికి శిక్ష పడడంతో ఫిర్యాదుదారుడైన శ్రీనివాస్ తనకు న్యాయం జరిగిందని. తనకున్న పలుకుబడితో ఇతరుల భూమిని కాజేయాలని చూసే వ్యక్తులకు ఇలాంటి చర్యలు గుణపాఠంగా నిలుస్తాయని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తనకున్న పలుకుబడితో అక్రమంగా తన భూమిని కాజేయాలని చూసిన మురళీధర్ కు సరైన శిక్ష కోర్టు విధించిందని. ఎన్నటికైనా న్యాయం గెలుస్తుందని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పవచ్చని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇతరుల భూమిని తనకున్న పలుకుబడితో ఫోర్జరీ సంతకాలతో కాజేయాలని చూసేవారికి ఇదొక హెచ్చరికగా నిలిచే అవకాశం ఉందని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ముదిగొండలో ఘనంగా మేడే వేడుకలు: ఎర్రజెండాను ఆవిష్కరించిన కార్మిక నాయకులు

ముదిగొండ మే 1 ప్రజావాణి ప్రతినిధి:అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా ముదిగొండ మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు (CITU) మండల కన్వీనర్ కళ్యాణ్, గ్రామ సర్పంచ్ ఉపేందర్,మరియు, బట్టు పురుషోత్తం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్మికుల శ్రమతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని, వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల యూనియన్ నాయకులు ఇరుకు వెంకటేశ్వర్లు, షేక్ హస్సేన్, పల్లెపొంగు రవి, కృష్ణ, ఉపేందర్, నాగేశ్వరరావు, మహేందర్ మరియు గ్రామపంచాయతీ వర్కర్లు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం కార్మికులు తమ ఐక్యతను చాటుతూ నినాదాలు చేశారు.

క్రమశిక్షణే ఆయుధంగా కాంగ్రెస్ సేవాదళ్ శిక్షణ తరగతులు...

■ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా సేవాదళ్ సమర శంఖం.
■ జనంలోకి స్వాతంత్ర్య సమరంలో సేవాదళ్ పాత్ర కీలకం.
■ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 01:కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా బలోపేతమే లక్ష్యంగా క్రమ శిక్షణ ఆయుధంగా కాంగ్రెస్ సేవాదళ్ శిక్షణ తరగతులను హైదరాబాదులో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం రాష్ట్ర సేవాదళ్ ట్రైనింగ్ క్యాంప్ ఐదో రోజు శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిలుగా భువనగిరి పార్లమెంట్ సభ్యులకు చామల కిరణ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ,ట్రైనింగ్ క్యాంప్ కమాండర్ దేవేందర్ శర్మ , తెలంగాణ ఇంచార్జ్ సమజ్జీ , ఇన్స్ట్రక్టర్ పవన్ చౌదరి , అప్సర్ యూసుఫ్ , పీసీసీ కో ఆర్డినేటర్ గోవింద్ , సేవాదళ్ మీడియా ఇంచార్జ్ రేణు కుమార్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ యం.దాస్, రాష్ట్ర కార్యదర్శి సేవాదళ్ పిట్టల బాలరాజు , శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ సేవాదళ్ మరింత బలుపేతం చేసి. సమర్థ ద్వారా

ట్రైనింగ్ ఏప్రిల్ 27 నుంచి మే 2 2026 ఆరు రోజులు ఎగ్జిబిషన్ గ్రౌండ్ గాంధీభవన్ రోడ్ నాంపల్లి రాష్ట్ర వ్యాప్తంగా సేవాదళ్ మండల్ బ్లాక్ జిల్లా స్థాయి ఆరు రోజులు శిక్షణ కార్యక్రమం రాహుల్ గాంధీ ప్రధాని లక్ష్యం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పిసిసి మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో ప్రతి మండల పట్టణ జిల్లా స్థాయి శిక్షణ శిబిరాలు వచ్చేసిన వారికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ సేవాదళ్ అనేది సాధారణ సంస్థ కాదు ఇది 1923లో మహాత్మా గాంధీజీ ఆలోచనతో డాక్టర్ ఎన్.ఎస్ ఆర్టికల్ సారథంలో ప్రారంభమై మహోత్తర ఉద్యమం ఈ సంస్థ పండిత్ జవహర్ లాల్ నెహ్రూ మొట్ట మొదటి అధ్యక్షుడు వ్యవహరించి దేశవ్యాప్తంగా బలోపేతం చేశారని ఆయన అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో సేవాదళ్ దేశ వ్యాప్తంగా వాలంటరీలు బలంగా పనిచేసిందని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం కార్యకర్తలు ముందున్నారని క్రమ శిక్షణ పోరాటం చేశారని ఆయన అన్నారు. త్యాగం దేశభక్తి వేలాదిమంది సభ్యులు

స్వాతంత్ర్య సమరంలో కీలకపాత్ర పోషించారు అది కేవలం ఒక సంస్థ కాదు దేశ స్వేచ్ఛ కోసం అంకిత భావంతో పనిచేసిన ఒక శక్తి దేశ రాజకీయాలలో చరిత్ర పరిశీలిస్తే సేవాదల్ని ఇచ్చిన శిబిరాలుగా నిలిచారని ఇందిరా గాంధీ , రాజీవ్ గాంధీ , సంజయ్ గాంధీ , సోనియా గాంధీ , రాహుల్ గాంధీ ప్రముఖులు శిక్షణ స్ఫూర్తితో స్వీకరించి ప్రజాసేవలో ముందుకు వచ్చారని శిక్షణ అంతేనా కేవలం రాజకీయం కాదు క్రమశిక్షణ దేశ భక్తి సేవ భావం నేడు దేశంలో జరుగుతున్న పరిమాణం చూస్తే ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు రాజ్యాంగ పరిరక్షణకు క్రమశిక్షణ గల నిశ్శబ్దత ఉన్న సేవల అవసరం మరింత గా పెరిగిందని అన్నారు.అనంతరం సేవాదళ్ ఆధ్వర్యంలోభువనగిరి ఎంపీ ఛానల్ కిరణ్ కుమార్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు రవీందర్ , నల్గొండ జిల్లా అధ్యక్షులు సేవాదళ్ సాగర్ రెడ్డి , సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మాణిక్యం , జనరల్ సెక్రెటరీ వాజీద్ , కోఆర్డినేటర్ దరిపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ డిపోలో ఘనంగా మే డే వేడుకలు

● కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్యత అవసరం
● పుట్ట లక్ష్మణ్

మేడిపల్లి మే 01(మన ప్రజావాణి) అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉప్పల్ డిపో వద్ద ఘనంగా జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధనలో ఐక్యతే ప్రధాన బలం అని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులు సంఘటితంగా పోరాడితేనే తమ హక్కులను కాపాడుకోగలరని ఆయన పేర్కొన్నారు.ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు,వేతనాలు, ఉద్యోగ భద్రత,పని పరిస్థితుల మెరుగుదల వంటి అంశాలను ప్రస్తావించారు.ప్రభుత్వం కార్మికులకు అనుకూలంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు,యూనియన్ సభ్యులు పాల్గొని కార్మిక ఐక్యతను చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ అస్వర్,ఉపాధ్యక్షులు హరీష్,రాష్ట్ర నాయకులు శాంతి కుమార్,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ధనంజయ్,పరమేష్,కృష్ణ,ఎంఎస్ నారాయణ,కాంత రావు,ఎం శ్రీనివాస్,డిఎన్ రెడ్డి, బాలయ్య, బాలాకృష్ణ,ఏఐటీయూసి నాయకులు రమేష్,సిపిఐ మండల కార్యదర్శి రచ్చ కిషన్, ప్రమీల,మాధవి,మహాలక్ష్మి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

మేడిపల్లి మే 01(మన ప్రజావాణి) బోడుప్పల్ సర్కిల్ 11వ డివిజన్ ఇందిరా నగర్ కాలనీ చౌరస్తాలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలు ఇందిరానగర్ కాలనీ చౌరస్తాలో సిపిఐ పార్టీ, ఏఐటీయూసీ జండాలను సీనియర్ నాయకులు వీబి బాలరాజ్,దండ రమేష్ లు జండా ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా రచ్చ కిషన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది శ్రామికులు అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని మేడేని గర్వంగా జరుపుకుంటారు. ఈ మేడే 1886వ సంవత్సరం అమెరికాలోని చికాగో నగరంలో లక్షలాది కార్మికులు రోజుకు 16 నుండి 18 గంటలు పని చేయవలసిన దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. "రోజుకు 8 గంటలు పని,8 గంటలు విశ్రాంతి,8 గంటలు మన కోసం"అనే నినాదంతో కార్మికులు మే 1న సమ్మె బాట పట్టారు.వేల మంది కార్మికులు చికాగో వీధుల్లో శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేపట్టారు.మే 4వ తేదీన హే మార్కెట్ స్క్వేర్‌లో జరిగిన సభలో పోలీసులు మూకపై లాఠీలు ఝళిపించారు.అనామక వ్యక్తి ఒక బాంబు విసిరాడు పోలీసులు కాల్పులు జరిపారు.అనేక మంది కార్మికులు అమరులయ్యారు. నాయకులకు ఉరిశిక్ష విధించారు.అయితే వారి బలిదానం వ్యర్థం కాలేదు.1889లో పారిస్‌లో జరిగిన రెండవ అంతర్జాతీయ కార్మిక సమావేశం మే 1వ తేదీని అధికారికంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా ప్రకటించింది.నేడు 80కి పైగా దేశాలు ఈ రోజును జాతీయ సెలవు దినంగా పాటిస్తున్నాయి.భారతదేశంలో తొలిసారి మే డే 1923లో చెన్నైలో జరుపుకున్నారు. కార్మిక నాయకుడు సింగారవేలర్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొదటిసారి ఎర్రజెండా రెపరెపలాడింది. అప్పటి నుండి ఈ దేశంలో కార్మికుల ఉద్యమం బలపడుతూ వచ్చిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శిలు సిహెచ్ మాధవి,జి నాగరాజు,బీసీ సంఘం జిల్లా నాయకులు కే ప్రమీల, బాపురాజు,బి కే ఎం యు మండల కార్యదర్శి, అధ్యక్షులు కే మహాలక్ష్మి,భూతం ఐలయ్య,మండల కౌన్సిల్ సభ్యులు నర్సమ్మ, దండు మదర్,తమన్నా,సిపిఐ పార్టీ నాయకులు ఇస్తారి,సోమరాజు,వెన్నెల ఆటో సంఘం అధ్యక్షుడు జి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాలలో బుద్ధ పూర్ణిమ వేడుకలు...

- బుద్ధ పూర్ణిమ సందర్భంగా బుద్ధుని ఆశయాలు ఆదర్శం.
- వాత్సల్య గ్రూప్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్.

యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మే 01:బుద్ధ పూర్ణిమ సందర్భంగా వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ పాలిటెక్నిక్ , ఇంజనీరింగ్ , ఫార్మసీ కళాశాలల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి , అహింస , మానవత్వం మార్గాన్ని చూపిన మహామానవుడు గౌతమ బుద్ధుని బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. బుద్ధుడు చూపిన దయ , కరుణ , సహనం , సమానత్వ భావనలు ప్రతి మనిషి ఆచరించాల్సిన గొప్ప జీవన సూత్రాలని అన్నారు. బుద్ధ పూర్ణిమ మనకు శాంతి , సత్యం , ధర్మం మార్గంలో నడవాలని గుర్తుచేసే పవిత్ర దినమని తెలిపారు. విద్యార్థులు బుద్ధుని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని జ్ఞానం , క్రమశిక్షణ , మానవత్వంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ పాలిటెక్నిక్ , ఇంజనీరింగ్ , ఫార్మసీ కళాశాలల సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గౌతమ బుద్ధుని బోధనలు సమాజ నిర్మాణానికి శాశ్వత మార్గదర్శకాలని అన్నారు. బుద్ధుడు చెప్పిన శాంతి , అహింస , సమానత్వం , మానవసేవ మాదవ సేవ వంటి విలువలు నేటి యువతకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. బుద్ధ పూర్ణిమ సందర్భంగా ప్రతి ఒక్కరూ బుద్ధుని ఆశయాలను ఆచరిస్తూ సమాజంలో సౌభ్రాతృత్వం , మానవత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు. విద్యతో పాటు మంచి విలువలు అలవర్చుకున్నప్పుడే విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ఈ సందర్భంగా వాత్సల్య గ్రూప్ యాజమాన్యం అధ్యాపకులు , విద్యార్థులు , సిబ్బందికి బుద్ధ పూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు. వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల డీన్ డాక్టర్ మొగిలిచర్ల ప్రదీప్ , ప్రిన్సిపల్ బి.వి రెడ్డి , ఎకాడమిక్ ఇంచార్జ్ సురేష్ , వాత్సల్య ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ భవాని , అసిస్టెంట్ ప్రొఫెసర్ నరేందర్ , రామాంజ నేయులు , సునీల్ , స్రవంతి , వెంకటేశ్వర్లు , నర్మదా , రేఖ , అనూష , పరమేశ్వరి , రచన , హేమలత , ఉమా మహేష్ , గుమ్మిడెల్లి రమేష్ విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పూండి పట్టణంలో ఆసుపత్రులు రెండే ...

- కిరాణా దుకాణాలా మెడికల్ షాపులు తొమ్మిది
- మందులు షాపుపే లో ఆసుపత్రి రన్ అవుతుంది
- శ్రీకాకుళం నుంచి వారానికి ఒక రోజు అదే మందులు షాపులో.వైద్యము చేస్తున్నారు..
- పట్టించుకొని డ్రగ్ అండ్ కంట్రోల్ అధికారులు
- మోస పోతున్న రోగులు

పలాస ప్రజావాణి ప్రతినిధి :ఉద్దానానికి పట్టు సంపాదించుకున్న పూశీడి ఉద్దానం పట్టణములో వైద్యము అందించడం లో ఇక్కడ మందులు షాపులే కీలక పాత్ర పోషిస్తున్న పరిస్థితి ఉంది. పూండి పట్టణంలో ఆసుపత్రులు రెండే రెండు ఉన్నాయి. మెడికల్ దుకాణాలు మాత్రము. పది మెడికల్ షాపులు వరకు ఉన్నాయని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.కొందరికి మాత్రమే డ్రగ్ అండ్ కెమిస్ట్రీ అనుమతులు ఉన్నాయి. అని తెలుస్తుంది. మిగతా వారందరకి మందులు అమ్మేందుకు అనుమతులు లేకుండా మందులు అమ్మకాలు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు..లాభమే ప్రధానమే మందులు అమ్మకాలు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు..అధికారులు జోక్యం చేసుకొని మందులు షాపులపై చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..

గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో ఘనంగా 141వ అంతర్జాతీయ మేడే వేడుకలు

- శ్రమను ఆయుధంగా చేసుకొన్న ప్రతి కార్మికుడు ఒక యోధుడే
- పాశికంటి నర్సింలు, వైస్ ప్రెసిడెంట్, రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్

రాయపోల్ మే 1(ప్రజావాణి)సిద్దిపేట జిల్లా గజ్వేల్ జిల్లా ఆసుపత్రి నందు శుక్రవారం రోజున అంతర్జాతీయ 141వ మేడే దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కార్మిక నేతలు, వైద్య సిబ్బంది పాల్గొని కార్మిక వర్గ పోరాట పటిమను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ పాశికంటి నర్సింలు కార్మిక జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు.ఆయన మాట్లాడుతూ "శ్రమిద్దాం, శ్రమను గౌరవిద్దాం, చెమట చుక్కల విలువను కాపాడుకుందాం" అని పిలుపునిచ్చారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శ్రమ శక్తికి రాజ్యాధికారంలో తగిన వాటా కల్పించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న T.S.U.T.F సిద్దిపేట

జిల్లా అధ్యక్షులు షేక్ వల్లి అహ్మద్ మాట్లాడుతూ మేడే ఆవిర్భావం గురించి వివరించారు. 1886లో చికాగో నగరంలోని హే మార్కెట్ వద్ద కార్మికులు చేసిన వీరోచిత పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న 8 గంటల పని దినమని గుర్తు చేశారు. ఎనిమిది గంటల పని, ఎనిమిది గంటల విశ్రాంతి, ఎనిమిది గంటలు కుటుంబం కోసం అనే నినాదంతో కార్మికులు ప్రాణత్యాగాలకు వెనుకాడలేదన్నారు. నాటి పోలీసు కాల్పుల్లో అమరులైన వారి స్మృత్యర్థం ప్రపంచవ్యాప్తంగా మే 1ని కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి, మండల ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, గజ్వేల్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ బ్రాంచ్ సెక్రటరీ శ్రీనివాసచారి, నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ, సీనియర్ ఫార్మసీ ఆఫీసర్స్ విమల, స్వర్ణలత, శిరీష, రమాదేవి, మోహన్ బండారి, హెడ్ నర్సులు ఉమామహేశ్వరి, రోజులిన్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ మెహరాజ్ భాను, సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మి, నర్సింగ్ ఆఫీసర్స్ రేష్మ, శశికళ, సువర్ణ, ఉమా, షాహిని, ఈసీజీ టెక్నీషియన్ రాజు హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, ఎం.ఆర్.డి. ఇన్చార్జి సుధాకర్, ఎన్ .రమేష్, ఓటి టెక్నీషియన్ బూరుగుపల్లి వెంకటేష్, రంగారెడ్డి ,రఫీ, ఆరోగ్య మిత్ర సురేందర్, శానిటేషన్ సిబ్బంది సుజాత, రాజమణి, మైస పోచమ్మ, లక్ష్మీ లచ్చమ్మ, బాలయ్య, శానిటేషన్ సూపర్వైజర్ శేఖర్, నరేష్, సెక్యూరిటీ సిబ్బంది మహేందర్, నాగరాజు, మరియు పారామెడికల్, శానిటేషన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నంది అవార్డుకు జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ ఎంపిక

- సంచలనాత్మక కథనాలకు మారుపేరు "బండి కుమార్"
- నాడు డాక్టరేట్.. నేడు నంది అవార్డు..
- వెల్లువెత్తుతున్న అభినందనలు..
- "మురిసిన" ఖమ్మం జిల్లా

ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ ఆనందో బ్రహ్మ స్వర్ణనంది పురస్కారం అవార్డుకి ఎంపికయ్యారు. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ గత 12 సంవత్సరాలుగా వివిధ ఛానెల్స్, పత్రికల్లో, వివిధ హెదాల్లో జర్నలిస్ట్ గా పనిచేస్తున్నారు. అనేక అంశాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అదేవిధంగా ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రభుత్వాల ద్వారా వాటిని పరిష్కరించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈవిధంగా సమాజానికి సేవచేస్తూ సీనియర్ జర్నలిస్ట్ గా పనిచేస్తున్నందుకు అతని సేవలను గుర్తించి ఈ నెల మే 3వ తేదీన ఆదివారం రోజున హైదరాబాద్ రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ లో జరిగే ఆనందో బ్రహ్మ స్వర్ణ నంది పురస్కారం కార్యక్రమంలో మాజీ కార్మిక శాఖ మంత్రి, ప్రముఖ హాస్యనటుడు, డాక్టర్ పల్లి బాబు మోహన్, తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ చేతుల మీదుగా ప్రధానం చేస్తున్నారు. సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ "పీపుల్స్ డైరీ" దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధిగా విధులు నిర్వర్తిస్తు

న్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక సంచల నాత్మక కథనాలను అందించారు. ఎక్కడ అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నా ఎలాంటి శక్తుల ఒత్తిళ్లకు లొంగకుండా నిర్భయంగా వార్తలు అందించడంలో దిట్ట... జర్నలిజం వృత్తినే శ్వాసగా... నైతిక విలువలను పాటిస్తూ పేదల పక్షాన నిలువడం, అన్యాయాన్ని ఎదురించడం లక్షణం.. అక్రమార్కుల బెదిరింపులకు వెరువకుండా, అక్రమ కేసులకు సైతం భయపడకుండా

ఎంచుకున్న దారిలో దూసుకెళ్తూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎందరో జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. నంది అవార్డు రావడం పట్ల స్థానిక సీనియర్ జర్నలిస్టులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలుపుతూ డాక్టర్ బండి కుమార్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు.

ఉజ్వల భవిష్యత్తుకు "బాల భరోసా" ఒక వరం

- జిల్లా కలెక్టర్ అంకిత్
- మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఘనంగా "బాల భరోస"కార్యక్రమం

భద్రాద్రి జిల్లా బ్యూరో/మే1 (మన ప్రజావాణి): స్థానిక జిల్లా కేంద్రంలోని రామవరంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో జిల్లా సంక్షేమ అధికారిణి జె. స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి "బాల భరోస" కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా, వారి ఎదుగుదలలో తలెత్తే లోపాలను తొలిదశలోనే గుర్తించి నివారించేందుకు 99 రోజుల ప్రజా ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "బాల భరోసా" కార్యక్రమం జిల్లా మహిళా శిశు సంక్షేమం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గతవారం రోజులుగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ముఖ్యంగా సున్నా నుండి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని, పిల్లల్లో ఉండే, న్యూరో డెవలప్‌మెంట్ (నాడీ వ్యవస్థ సంబంధిత) సమస్యలు, శారీరక ఎదుగుదల లోపాలు, మానసిక వికాసంలో ఆలస్యంవంటి అంశాలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా వారికి మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని, దానికి అనుగుణంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేసి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలన్నారు. "బాల భరోస" కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సకాలంలో జోక్యం అని పిల్లలలో ఏవైనా లోపాలు ఉన్నట్లు గుర్తిస్తే, వెంటనే వైద్య నిపుణుల పర్యవేక్షణలో చికిత్స ప్రారంభించి, ఆ సమస్య తీవ్రతరం కాకుండా చూడాలన్నారు.ప్రతి చిన్నారి శారీరక, మానసిక స్థితిని నిశితంగా పరిశీలించి, అవసర మైన వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించడం. చిన్నారులు ఆరోగ్యంగా, సంతోషంగా పెరిగేలా చూడటమే కాకుండా, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్నారు. అదేవిధంగా జిల్లా సంక్షేమ అధికారిణి జె.స్వర్ణలత లేనినా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 2061

కేంద్రాలలో నమోదైన సున్నా నుండి ఐదు సంవత్సరాలలోపు అంగన్వాడి కేంద్రాలలో నమోదైన పిల్లలను ఆర్బిఎస్కే టీముల ద్వారా ముందస్తు అనారోగ్య గుర్తింపులో భాగంగా, న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం ద్వారా జిల్లాలో ఉన్న 60000 మంది చిన్నారులను 42 ప్రశ్నల ద్వారా ఆన్లైన్ పోర్టల్లలో వివరాలను నమోదు చేయడం జరిగిందని, దానికి అనుగుణంగా పిల్లల అభివృద్ధిలో వెనకడుగు, న్యూరో డెవలప్మెంట్, శారీరక లోపాలు ఉన్న పిల్లలను గుర్తించి ఈరోజు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక పర్యవేక్షణతో కూడిన పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఈ ఒక్క అవకాశాన్ని సద్వినియోగం శుక్రవారం రోజు మాత్రమే చేసుకోకుండా సూచించిన తేదీలలో క్రమం తప్పకుండా ఆరోగ్యపరీక్షలు నిర్వహించుకోవాలని, అంగనవాడి టీచర్లను సకాలంలో జోక్యం చేసుకొని స్థానిక ప్రాథమిక వైద్య కేంద్రాలలో చికిత్స అందించి, పిల్లల సంపూర్ణ అభివృద్ధికి తోడ్పాటు అందిం

చాలని కోరారు,ప్రతి చిన్నారి ఆరోగ్యంగా,సంతోషంగా, సురక్షిత మైన భవిష్యత్తును నిర్మించే బాధ్యత మన అందరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు అందిస్తున్న సేవలను మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని సిబ్బందిని అడిగి తెలుసుకుని మెరుగైన సేవలు అందించాలని, మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని ప్రతి విభాగాన్ని పరిశీలించి, సూచనలు జారీ చేయడం జరిగింది. తదుపరి"బేటి బచావో" కార్యక్రమంలో భాగంగా "భేటీ జన్మోత్సవ్" నిర్వహించి, నెలలోపు జన్మించిన ఆడపిల్లలకు బేటి జన్మోత్సవ్ కిట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది డాక్టర్ ప్రతాప్, డాక్టర్ వినోద్, నాగభూషణం, పీడియాట్రిషన్ డాక్టర్లు, జిల్లా స్థాయి ఆర్బిఎస్కే సిబ్బంది, నేషనల్ న్యూట్రిషన్ మిషన్ జిల్లా సమన్వయకర్త పి. సంపత్, సిడిపిఓలు లక్ష్మీ ప్రసన్న, వెంకటరమణ, సూపర్వైజర్లు, అంగనవాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మడికొండ బ్రదర్స్

ప్రజావాణి శాయంపేట : పరకాల మున్సిపల్ పరిధిలోని 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవింద సంధ్య – సత్యనారాయణ కుంకుమేశ్వర ఆలయ ధర్మకర్త – ప్రభుత్వ రిటైర్డ్ టీచర్ దంపతుల కూతురు అఖిల–నరేష్ గార్ల వివాహ వేడుకలు పరకాల పట్టణంలోని జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరుగగా, ఈ వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మడికొండ బ్రదర్స్, మలక్ పేట మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ, నాయకులు మడికొండ యువన్ శ్రీ రాజా, ఆకునూరి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు

ఆర్సీబీ అభిమానుల మండిపాటు!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో గురువారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు), గుజరాత్ టైటాన్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఆతిథ్య గుజరాత్ టైటాన్స్ జట్టు గెలుపొందగా.. తొలిసారి బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్ క్యాచ్ పెద్ద చర్చకు దారితీసింది. ఈ విషయంలో అంపైర్‌తో విరాట్ కోహ్లీ వాగ్వాదం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన ఆర్సిబి ఇన్నింగ్స్‌లోని 8వ ఓవర్‌లో జరిగింది. అర్షద్ ఖాన్ వేసిన బంతిని రజత్ పాటిదార్ డీప్ బ్యాక్‌వర్డ్ స్క్వేర్ వైపు కొట్టాడు. అక్కడ ఫీల్డింగ్ చేస్తున్న జాసన్ హోల్డర్, దాన్ని పట్టుకోవడానికి పరుగెత్తి స్లైడ్ చేశాడు. అయితే, హోల్డర్ పట్టుకున్న బంతిని వెంటనే నేలపై తాకింది. ఆన్-ఫీల్డ్ అంపైర్ సాఫ్ట్ సిగ్నల్ నియమం ఇప్పుడు అమలులో లేనప్పటికీ, థర్డ్ అంపైర్ కూడా దానిని 'అవుట్'గా ప్రకటించడం ఇప్పుడు వివాదానికి దారితీసింది. క్రికెట్ లా 33.3 ప్రకారం, ఒక ఫీల్డర్ బంతిపై మాత్రమే కాకుండా తన కదలికలపై కూడా పూర్తి నియంత్రణ కలిగి ఉండాలి. ఫీల్డర్ బంతిని పట్టుకున్న తర్వాత జారుతున్నప్పుడు లేదా కింద పడుతున్నప్పుడు బంతి నేలను తాకితే, అది చట్టబద్ధమైన క్యాచ్‌గా పరిగణించరు. గతంలో యాషెస్ సిరీస్‌లో మిచెల్ స్టార్క్ ఇలాంటి క్యాచ్ పట్టినప్పుడు, దానిని 'నాటౌట్'గా ప్రకటించారు. ఆ సంఘటనను ప్రస్తావించిన ఇర్ఫాన్ పఠాన్, ఆకాష్ చోప్రా వంటి మాజీ క్రికెటర్లు అంపైర్ నిర్ణయం పట్ల తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. అయితే, టీవీ

అంపైర్ భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. క్యాచ్ పట్టిన వెంటనే బంతి తన నియంత్రణలోకి వచ్చిందని, క్యాచ్ పూర్తయిన తర్వాతే స్లైడింగ్ జరిగిందని చెబుతూ జాసన్ హోల్డర్ తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. దీనికి స్పందిస్తూ రవిచంద్రన్ అశ్విన్, హోల్డర్ చేతులు పెద్దవిగా ఉన్నాయని, బంతి అతని చేతుల్లో పూర్తిగా ఇమిడిపోయిందని అన్నారు. అతని వేళ్ల మధ్య గడ్డి ఉన్నంత మాత్రాన బంతి నేలను తాకినట్లు కాదని ఆయన పేర్కొన్నారు. మొత్తానికి గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో గెలిచినా.. జేసన్ హోల్డర్‌కు ఇందులో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వచ్చినా.. ఐపీఎల్ చరిత్రలో ఇదో మాయని మచ్చగా మిగిలిపోయే అవకాశం ఉంది. అలాగే, ఈ సంఘటనతో ఆర్సీబీ అభిమానులు మనస్తాపం చెందారన్నది కూడా నిజం.

జట్టులోకి మిచెల్ స్టార్క్ ఎంట్రీ: అక్షర్ పటేల్

జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియం వేదికగా రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య ఉత్కంఠ పోరు జరుగుతోంది. ఈ కీలక మ్యాచ్‌లో టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ మొదట బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ అద్భుతమైన ఫామ్‌లో ఉండగా.. ఢిల్లీ క్యాపిటల్స్ తమ అదృష్టాన్ని పరీక్షించుకోనుంది.టాస్ గెలిచిన అనంతరం రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ మాట్లాడుతూ.. పిచ్ కొంచెం పొడిగా, ప్యాచ్‌లుగా కనిపిస్తోందని.. అందుకే మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపాడు. రెండో ఇన్నింగ్స్ సమయానికి వికెట్ నెమ్మదించే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. గత మ్యాచ్‌లో 228 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడం జట్టులో ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపిందని, ఈ మ్యాచ్‌లో పూర్తిస్థాయి 40 ఓవర్ల అత్యుత్తమ క్రికెట్ ఆడి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్ కోసం రాజస్థాన్ జట్టులో రవి బిష్ణోయ్, శుభమ్ దుబే తుది జట్టులోకి వచ్చారు. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ మాట్లాడుతూ.. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా కనిపిస్తోందని, లక్ష్యాన్ని ఛేదించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపాడు. గత వైఫల్యాలను పక్కన పెట్టి బేసిక్స్‌పై దృష్టి సారించడం ముఖ్యమని.. సానుకూల దృక్పథం, బాడీ లాంగ్వేజ్‌తో ఈ మ్యాచ్‌లో పుంజుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశాడు. ప్రస్తుత పరిస్థితుల్లో జట్టులో మార్పులు అనివార్యమని ఆయన పేర్కొన్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఈ మ్యాచ్ కోసం మూడు కీలక మార్పులు చేసింది. స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ జట్టులోకి తిరిగి రాగా.. చమీరాకు చోటు దక్కలేదు.

అలాగే పాతుమ్ నిస్సంకా తుది జట్టులోకి రావడంతో డేవిడ్ మిల్లర్ బెంచ్‌కే పరిమితమయ్యాడు. అశోక్ శర్మకు కూడా తుది జట్టులో అవకాశం లభించింది. హోమ్ గ్రౌండ్‌లో రాజస్థాన్ బ్యాటర్లు భారీ స్కోరు సాధిస్తారా లేక ఢిల్లీ బౌలర్లు వారిని అడ్డుకుంటారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.ఢిల్లీ క్యాపిటల్స్ (ప్లేయింగ్ ఎ×): కేఎల్ రాహుల్(వికెట్ కీపర్), పాతుమ్ నిస్సాంక, నితీష్ రాణా, సమీర్ రిజ్వీ, ట్రిస్టన్ స్టబ్స్, అక్షర్ పటేల్(కెప్టెన్), అశుతోష్ శర్మ, కైల్ జేమీసన్, మిచెల్ స్టార్క్, కుల్దీప్ యాదవ్, టి నటరాజన్ రాజస్థాన్ రాయల్స్ (ప్లేయింగ్ ఎ×): యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), రియాన్ పరాగ్(కెప్టెన్), డోనోవన్ ఫెరీరా, రవీంద్ర జడేజా, శుభమ్ దూబే, జోఫ్రా ఆర్చర్, రవి బిష్ణోయ్, నాంద్రే బర్గర్, బ్రిజేష్ శర్మ

సన్‌రైజర్స్‌లోకి అంబరీష్ ఎంట్రీ

ఈ ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తడాఖా చూపుతోంది. భారీ విజయాలతో దూసుకెళ్తోంది. వరుసగా అయిదు విజయాలను తన ఖాతలో వేసుకుంది. మొన్నటికి మొన్న ముంబై ఇండియన్స్ ను వాళ్ల సొంత గడ్డ వాంఖెడే స్టేడియంలో చితగ్గొట్టడం అదరహో అనిపించుకుంది. ఈ మ్యాచ్ లో ఓడిన దెబ్బకు ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో అట్టడుగుకు చేరింది. ప్లేఆఫ్స్ పై దాదావుగా ఆశలు వదులుకున్నట్టయింది. ఇప్పటివరకు తొమ్మిది మ్యాచ్ లు ఆడిన సన్ రైజర్స్ ఆరింట్లో నెగ్గింది. మూడింట పరాజయాన్ని చవి చూసింది. మొత్తం 12 పాయింట్లతో పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఇంకా అయిదు మ్యాచ్ లు ఆడాల్సి ఉందీ జట్టుకు ఇందులో ఇంకో మూడు గెలిస్తే నేరుగా ప్లేఆఫ్స్ రేసులో ఉంటుంది పాట్ కమ్మిన్స్ సేన.ఈ పరిస్థితుల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో కీలక మార్పు చోటు చేసుకుంది. గాయపడ్డ శివం మావి స్థానంలో 18 ఏళ్ల సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్

ఆర్ఎస్ అంబరీష్ ఎంట్రీ అయ్యాడు. అతనితో కాంట్రాక్ట్ ను కుదుర్చుకుంది జట్టు మేనేజ్మెంట్. గత ఏడాది జరిగిన ఐపీఎల్ లో వేలంలో 75 లక్షల రూపాయల ధరకు శివం మావిని జట్టులోకి తీసుకుంది సన్ రైజర్స్. గజ్జల్లో గాయం కారణంగా టోర్నమెంట్ మొత్తానికీ దూరం అయ్యాడు. దీంతో ఆర్ఎస్ అంబరీష్ తో అతని స్థానాన్ని భర్తీ చేసింది. కుడిచేతి మీడియం పేసర్, ఎడమచేతి బ్యాటర్ అయిన అంబరీష్ 2026 అండర్-19 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడు. ఆ టోర్నమెంట్‌లో 11 వికెట్లతో అతను టీమిండియా తరపున అత్యధిక వికెట్లు తీసుకున్నాడు. జాయింట్ హయ్యెస్ట్ వికెట్ టేకర్ గా నిలిచాడీ తమిళనాడు క్రికెటర్. యంగ్ పేసర్లతో తొణికిసలాడుతోంది సన్ రైజర్స్ బౌలింగ్ డిపార్ట్మెంట్. ఇప్పటికే ఈ సీజన్‌లో అద్భుతంగా రాణిస్తోన్నారు ప్రఫుల్ హింగ్, సాకిబ్ హుస్సేన్. ఇప్పుడు వారితో డ్రెస్సింగ్ రూమ్ పంచుకోనున్నాడు అంబరీష్. ఈ జట్టు ఈ ఆదివారం హైదరాబాద్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తదుపరి మ్యాచ్ ఆడనుంది.

లక్నోలో అన్యాయం జరిగింది.. ముంబైలో అవకాశం వచ్చింది..

క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఐపీఎల్ 2026 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో ఉన్నప్పటికీ.. ఇప్పటి వరకు తుది జట్టులో చోటు దక్కక బెంచ్‌కే పరిమితమైన అర్జున్, ఇప్పుడు తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి మరో లీగ్‌లోకి అడుగుపెడుతున్నారు. ముంబై టీ20 లీగ్ ఆడేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అర్జున్ అభిమానులు ఖుషీ అవుతున్నారు. ఐపీఎల్ 2026 సీజన్ ట్రేడింగ్ విండోలో భాగంగా ముంబై ఇండియన్స్ నుంచి లక్నో సూపర్ జెయింట్స్ జట్టులోకి అర్జున్ టెండూల్కర్ మారారు. అయితే లక్నో మేనేజ్‌మెంట్ ఇప్పటివరకు జరిగిన మ్యాచ్‌ల్లో అర్జున్‌ను తుది జట్టులోకి తీసుకోలేదు. నెట్ ప్రాక్టీస్‌కే పరిమితమవుతున్న అర్జున్, తన టాలెంట్ నిరూపించుకునేందుకు సరైన వేదిక కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ తరుణంలో టీ20 ముంబై లీగ్ నాల్గవ సీజన్ అర్జున్ కెరీర్‌కు కీలకం కానుంది. బీసీసీఐ నిబంధనల ప్రకారం.. ఏ ఆటగాడైనా 12 నెలల కాలంలో కేవలం ఒకే ఒక గుర్తింపు పొందిన రాష్ట్ర లీగ్‌లో పాల్గొనాలి (ఐపీఎల్ మినహా). అర్జున్ టెండూల్కర్ గతేడాది కాలంలో ఇతర రాష్ట్రాల టీ20 లీగ్‌లలో ఆడలేదు కాబట్టి, ముంబై లీగ్‌లో ఆడేందుకు అతనికి అర్హత

లభించింది. వాస్తవానికి అర్జున్ ప్రస్తుతం గోవా తరపున దేశవాళీ క్రికెట్ ఆడుతున్నప్పటికీ, గతంలో ముంబై జట్టుకే ప్రాతినిధ్యం వహించినందున ఈ లీగ్‌లో పాల్గొనేందుకు అనుమతి ఇచ్చారు. ముంబై టీ20 లీగ్‌కు సంబంధించిన వేలం ప్రక్రియ మే 2వ తేదీన జరగనుంది. పురుషుల, మహిళల విభాగాలకు వేర్వేరుగా నిర్వహించే ఈ వేలంలో అర్జున్ టెండూల్కర్ పేరును చేర్చాలని బీసీసీఐ ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జూన్ నెల మొదటి 15 రోజుల్లో ఈ టోర్నమెంట్ జరగనుంది. ఐపీఎల్ ముగిసిన వెంటనే ఈ లీగ్ ప్రారంభం కానుండటం అర్జున్ వంటి యంగ్ ప్లేయర్లకు మంచి ప్రాక్టీస్, అవకాశంగా మారుతుంది. అర్జున్ టెండూల్కర్ ఇటీవల రంజీ ట్రోఫీలో గోవా తరపున ఆడుతూ నిలకడగా రాణిస్తున్నారు. లెఫ్ట్ ఆర్మ్ పేసర్ గానే కాకుండా, అవసరమైనప్పుడు బ్యాట్ తో కూడా మెరుపులు మెరిపించగల కెపాసిటీ అతనికి ఉంది. ఐపీఎల్ లో లక్నో టీమ్ అవకాశం ఇవ్వకపోవడంతో, ముంబై లీగ్ ద్వారా తన సత్తా ఏంటో నిరూపించి, వచ్చే సీజన్ కల్లా టీమ్ మేనేజ్‌మెంట్ దృష్టిని ఆకర్షించాలని అర్జున్ భావిస్తున్నారు. సచిన్ వారసుడిగా తన మీద ఉన్న ఒత్తిడిని అధిగమించి ఈ లీగ్‌లో ఎలా రాణిస్తారో చూడాలి.

కెప్టెన్ హార్దిక్ పాండ్యా నిందించడం సరికాదు

ఫెయిల్యూర్ లో ఒక్క వ్యక్తిని బాధ్యుడిని చేయడం తప్పు. కెప్టెన్ దగ్గర ఎన్ని ప్లాన్స్ ఉన్నా, ప్లేయర్లు మైదానంలో రాణించకపోతే ఫలితం ఉండదు. హార్దిక్ వ్యూహాలు మార్చుకోవచ్చు, కానీ అతనికి స్టార్ ప్లేయర్ల సపోర్ట్ చాలా అవసరం" అని అన్నారు. సన్ రైజర్స్ తో జరిగిన గత మ్యాచ్ లో 243 పరుగులు చేసి కూడా కాపాడుకోలేకపోవడం ముంబై బౌలింగ్ వైఫల్యాన్ని ఎత్తిచూపుతోంది. ముంబై టీమ్ లో ప్రధాన బలమైన సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా ఈ సీజన్ లో ఆశించిన స్థాయిలో రాణించడం లేదు. సూర్యకుమార్ 8 మ్యాచుల్లో కేవలం 162 పరుగులు మాత్రమే చేశాడు, అతని సగటు 20కి పడిపోయింది. ఇక బుమ్రా పరిస్థితి మరీ ఘోరం. ఐపీఎల్ చరిత్రలోనే ఇది అతనికి అత్యంత కష్టతరమైన సీజన్ అని చెప్పొచ్చు. ఆడిన 8 మ్యాచుల్లో అతను కేవలం రెండు వికెట్లు మాత్రమే తీయగలిగాడు. ప్రపంచ స్థాయి బౌలర్ ఇలాంటి ప్రదర్శన ఇస్తాడని ఎవరూ ఊహించలేదు. టీ20 ప్రపంచకప్ 2026 గెలిచిన తర్వాత బుమ్రా, సూర్య వంటి కీలక ఆటగాళ్లకు తగినంత విశ్రాంతి దొరకలేదని బిషప్ విశ్లేషించారు. "వరల్డ్ కప్ గెలవడానికి వారు ఎంతో శ్రమించి ఉంటారు. మానసికంగా, శారీరకంగా వారు అలసిపోయి ఉండొచ్చు. నిజానికి బుమ్రా వంటి బౌలర్ కు ఐపీఎల్ కు ముందు తగినంత బ్రేక్ ఇచ్చి ఉంటే బాగుండేది. అప్పుడు అతను కొత్త ఉత్సాహంతో, తన నైపుణ్యాలను మెరుగుపరుచుకుని బరిలోకి దిగేవాడు" అని బిషప్ అభిప్రాయపడ్డారు. ముంబై ఇండియన్స్ ఇప్పుడు అత్యంత క్లిష్ట పరిస్థితిలో ఉంది. ప్లేఆఫ్స్ రేసులో నిలవాలంటే మిగిలిన ఆరు మ్యాచుల్లోనూ కచ్చితంగా గెలవాల్సిందే. ఒక్క మ్యాచ్ ఓడినా ఇంటికి వెళ్లడం ఖాయం. ఈ పరిస్థితిలో కేవలం హార్దిక్ పాండ్యా వైపు చూడకుండా, జట్టులోని ప్రతి ఆటగాడు బాధ్యత తీసుకుని రాణించాల్సిన సమయం ఆసన్నమైంది. పోలార్డ్, జయవర్ధనే వంటి దిగ్గజాలు కూడా ఇదే విషయాన్ని నొక్కి చెప్పారు.

- వెస్టిండీస్ దిగ్గజం ఇయాన్ బిషప్

ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఆడిన ఎనిమిది మ్యాచుల్లో ఆరు ఓటములతో ప్లేఆఫ్ ఆశలు గల్లంతయ్యే స్థితిలో ఉన్న ఈ టీమ్ ప్రదర్శనపై ఇప్పుడు తీవ్రంగా చర్చ కొనసాగుతోంది. అయితే జట్టు వైఫల్యానికి కేవలం కెప్టెన్ హార్దిక్ పాండ్యాని మాత్రమే బాధ్యుడిని చేయడం సరికాదని వెస్టిండీస్ దిగ్గజం ఇయాన్ బిషప్ అభిప్రాయపడ్డారు. సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా వంటి స్టార్ ప్లేయర్లు కూడా బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. ముంబై ఇండియన్స్ ఎదుర్కొంటున్న వరుస ఓటములపై హార్దిక్ పాండ్యా స్పందిస్తూ.. తన వ్యక్తిగత ఫామ్ మెరుగుపడాల్సిన అవసరం ఉందని నిజాయితీగా అంగీకరించాడు. అయితే ఇయాన్ బిషప్ మాట్లాడుతూ.. "జట్టు

వైభవ్ విధ్వంసం చూసి జడుసుకున్న కేఎల్ రాహుల్

ఐపీఎల్ 2026 సీజన్ అనేక సంచలనాలకు వేదికవుతోంది. ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్‌ను ఆశ్చర్యపరుస్తున్నాడు. ఈ బుడతడి ఆటతీరు చూసి టీమిండియా స్టార్ క్రికెటర్, ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ కేఎల్ రాహుల్ సైతం షాక్ అయ్యారు. తాను కలలో కూడా ఊహించని అద్భుతమిది అంటూ సూర్యవంశీ టాలెంట్‌పై రాహుల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగబోయే 43వ మ్యాచ్‌కు ముందు కేఎల్ రాహుల్ స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా రాజస్థాన్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "వైభవ్ సూర్యవంశీ ప్రపంచ క్రికెట్‌లో విధ్వంసం సృష్టిస్తున్నాడు. కేవలం 15 ఏళ్ల వయసులో ఐపీఎల్‌లో రెండు సెంచరీలు బాదడం అనేది అసాధారణం. నేను ఆ వయసులో ఉన్నప్పుడు కనీసం ఇలాంటి వాటి గురించి కలలో కూడా ఊహించలేదు" అని రాహుల్ కొనియాడారు. వైభవ్ ఇప్పటివరకు ఈ సీజన్‌లో 400 పరుగులు చేయడమే కాకుండా, అత్యధికంగా 37 సిక్సర్లు బాది అందరి

దృష్టిని ఆకర్షించాడు. భారతదేశంలో పుట్టుకొస్తున్న యంగ్ టాలెంట్ గురించి రాహుల్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గతంలో మన దగ్గర సిక్సర్లు కొట్టే ప్లేయర్లు లేరని ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ బ్యాటింగ్ చూసి భయపడేవాళ్లమని, కానీ ఇప్పుడు ఐపీఎల్ వల్ల ఆ పరిస్థితి మారిపోయిందని ఆయన అన్నారు. వైభవ్ సూర్యవంశీతో పాటు చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడుతున్న ఆయుష్ మ్హాత్రే కూడా అద్భుతంగా రాణిస్తున్నాడని రాహుల్ పేర్కొన్నారు. ఈ కుర్రాళ్ళు భయం లేకుండా ఆడుతూ టీ20 క్రికెట్ ఆడే తీరునే మార్చేస్తున్నారని అభినందించారు. తన వ్యక్తిగత లక్ష్యాల గురించి స్పందిస్తూ రాహుల్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. తనకు వ్యక్తిగత రికార్డుల కంటే ట్రోఫీలు గెలవడమే ముఖ్యమని చెప్పారు. "నాకు పర్సనల్ మైల్‌స్టోన్స్ కంటే ఎంఎస్ ధోనీ గెలిచిన ఐదు ఐపీఎల్ ట్రోఫీల రికార్డును సమం చేయాలని ఉంది. క్రికెట్ అనేది ఒక టీమ్ గేమ్. సక్సెస్‌ఫుల్ టీమ్‌లో భాగం కావడమే నా లక్ష్యం" అని రాహుల్ స్పష్టం చేశారు. కేవలం రన్ మిషన్ లాగా మారడం కాకుండా, ఒక లీడర్‌గా తన జట్టుకు టైటిల్ అందించడమే తన డ్రీమ్ అని ఆయన చెప్పుకొచ్చారు.

తల్లిదండ్రులు కాబోతున్న నారా రోహిత్, సిరి

టాలీవుడ్ హీరో నారా రోహిత్, ఆయన భార్య, హీరోయిన్ సిరి త్వరలోనే తల్లిదండ్రులు కాబోతున్నారనే వార్త నారా అభిమానుల్లో, సినీ వర్గాల్లో ఎంతో సంతోషాన్ని నింపుతోంది. సినిమాల ఎంపికలో ఎంతో వైవిధ్యం చూపే రోహిత్, ఇప్పుడు తన వ్యక్తిగత జీవితంలో అత్యంత మధురమైన ఘట్టంలోకి అడుగుపెడుతుండటం విశేషం.నారా రోహిత్, సిరి 'ప్రతినిధి-2' చిత్రంలో కలిసి నటించారు. ఆ సినిమా సమయంలో ఏర్పడిన పరిచయం కాస్తా ప్రేమగా మారి, పెద్దల అంగీకారంతో గత ఏడాది అక్టోబర్‌లో వారు వివాహ బంధంతో ఒక్కటయ్యారు. వివాహం జరిగిన ఏడాది లోపే ఈ జంట తల్లిదండ్రులుగా ప్రమోషన్ పొందబోతుండటం విశేషం. సిరి సీమంతం వేడుకకు సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో, ఈ శుభవార్తపై అధికారికంగా స్పష్టత వచ్చినట్లయింది.నారా రోహిత్ ఒకవైపు వ్యక్తిగత జీవితాన్ని ఎంజాయ్ చేస్తూనే, మరోవైపు తన కెరీర్‌లో కూడా బిజీగా ఉన్నారు. గతేడాది 'భైరవం' చిత్రంతో మాస్ ప్రేక్షకులను ఆకట్టుకుని మంచి విజయాన్ని అందుకున్నారు. ప్రస్తుతం విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఆదర్శ కుటుంబం' సినిమాలో రోహిత్ ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని భావిస్తున్నారు. మరోవైపు, తల్లిదండ్రులు కాబోతున్న నారా రోహిత్ దంపతులకు అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

'జెట్లీ' ప్రదర్శనను అడ్డుకోవడం అన్యాయం

: మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్

ప్రముఖ చిత్ర నిర్మాణ, పంపిణీ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్పీ, తమ తాజా చిత్రం 'జెట్లీ' విడుదల విషయంలో ఎగ్జిబిటర్ల తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తెలంగాణలోని కొన్ని సింగిల్ స్క్రీన్ థియేటర్ల వివాదాన్ని అడ్డం పెట్టుకుని, మల్టీప్లెక్స్‌లలో తమ సినిమాను ప్రదర్శించకుండా నిలిపివేస్తున్నారని ఆరోపిస్తూ శుక్రవారం ఒక బహిరంగ లేఖను విడుదల చేసింది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ పార్ట్‌నర్ కెతిరెడ్డి శశిధర్ పేరిట విడుదలైన ఈ లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. "తెలంగాణలోని కొన్ని సింగిల్ స్క్రీన్ థియేటర్లలో వీక్లీ రెంటల్, రెవెన్యూ షేరింగ్ నిబంధనల విషయంలో కొంతకాలంగా వివాదం నడుస్తున్న విషయం వాస్తవమే. ఈ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు మా చిత్రాలను ఆ థియేటర్లలో ప్రదర్శించకూడదన్న మీ నిర్ణయాన్ని గౌరవించాం. మా గత చిత్రాల విషయంలోనూ ఇదే విధానం పాటించాం. అయితే, మా కొత్త చిత్రం 'జెట్లీ' విషయంలో మీరు వ్యవహరించిన తీరు ఆమోదయోగ్యంగా లేదు" అని లేఖలో పేర్కొన్నారు."సింగిల్ స్క్రీన్ల వివాదానికి, మల్టీప్లెక్స్‌ల ప్రదర్శనకు ఎలాంటి సంబంధం లేదు. మల్టీప్లెక్స్‌ల నిబంధనలపై మన మధ్య ఎటువంటి భేదాభిప్రాయాలు లేవు. అలాంటప్పుడు, సంబంధం లేని ఒక అంశాన్ని కారణంగా చూపి మల్టీప్లెక్స్‌లలో మా సినిమాను అడ్డుకోవడం అన్యాయం. ఇది కేవలం ఒక విభేదంగా కాకుండా, ఉద్దేశపూర్వకంగా మాపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నంగా కనిపిస్తోంది. ఒక విభాగంలోని నిబంధనలకు అంగీకరింపజేయడానికి, మరో విభాగంలో వ్యాపారాన్ని అడ్డుకోవడం చర్చలనిపించుకోదు. ఇది స్పష్టంగా ఒత్తిడి తంత్రంలా ఉంది" అని శశిధర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రకమైన చర్యలు తమను తీవ్రంగా నష్టపరుస్తాయని, వ్యాపార సంబంధాల్లో తప్పుడు సంప్రదాయానికి దారితీస్తాయని మైత్రీ అభిప్రాయపడింది. "సింగిల్ స్క్రీన్ల సమస్యపై మొదటి రోజు నుంచి న్యాయబద్ధంగా చర్చించడానికి మేము సిద్ధంగానే ఉన్నాం. అయితే, ఆ చర్చలకు ఇతర వ్యాపార ఒప్పందాలను ప్రభావితం చేయనివ్వకూడదు. దయచేసి ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి, తక్షణమే మల్టీప్లెక్స్‌లలో 'జెట్లీ' సినిమా ప్రదర్శనకు అనుమతించాలని కోరుతున్నాం" అని లేఖలో విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారం తీవ్రతను అర్థం చేసుకుని, సానుకూలంగా స్పందించాలని ఎగ్జిబిటర్లను కోరారు.

పాపం చిట్టి.. ఆ పేరే శాపం అయ్యింది!

'జాతిరత్నాలు' సినిమాతో చిట్టిగా తెలుగు ప్రేక్షకులను మెప్పించిన ముద్దుగుమ్మ ఫరియా అబ్దుల్లా. ఈ హైదరాబాదీ అమ్మాయి చూడ్డానికి నార్త్ ముద్దుగుమ్మ అన్నట్లుగా ఉంటుంది. సుదీర్ఘ కాలం పాటు ఇండస్ట్రీలో స్ట్రగుల్ అయిన తర్వాత ఫరియా కు జాతిరత్నాలు వంటి మంచి విజయం దక్కింది. ఆ సినిమాతో నవీన్ పొలిశెట్టితో పాటు అందరికీ మంచి పేరు వచ్చింది. దర్శకుడు అనుదీప్ ఏ స్థాయిలో పాపులర్ అయ్యాడో తెలిసిందే. ఆ తర్వాత ఆయన పెద్దగా హిట్‌లు తీయక పోవడంతో ఆయన క్రేజ్ తగ్గుతూ వచ్చింది. ఇక చిట్టి పాత్రతో పాపులర్ అయిన ఫరియా అబ్దుల్లా ఇండస్ట్రీలో ఓ రేంజ్‌లో దూసుకు పోవాలని ఆశించింది. కానీ తెలుగు అమ్మాయి కావడంతో టాలీవుడ్ క్రేజీ హీరోలు ఈమెను దూరం పెడుతున్నారనే వార్తలు వస్తున్నాయి. పైగా ఈ అమ్మడి హైట్ సైతం సమస్యగా మారిందని ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు.ఫరియా గ్లామర్ పాత్రల్లో కనిపించినా, ఇన్‌స్టాగ్రామ్‌లో కాస్త అందాల ఆరబోత చేసినా కూడా తీవ్రమైన విమర్శలు ఎదుర్కొంటుంది. చిట్టి ఇలా ఉందేంటి అంటూ చాలా మంది బాహాటంగానే, ఏకంగా ఆమె టైమ్ లైన్‌కి వెళ్లి మరీ బ్యాడ్ కామెంట్స్ చేస్తున్నారు. ఇతర హీరోయిన్స్ మాదిరి మీరు కాదు అనుకున్నాం. కానీ మేము తప్పు అని నిరూపించారు. మాకు ఈ చిట్టి వద్దు, మీరు చిట్టి మాదిరిగా ఉంటేనే అభిమానిస్తాం అంటూ చాలా మంది ఆమెకు కామెంట్ చేస్తున్నారట. ఈ విషయాన్ని స్వయంగా ఫరియా అబ్దుల్లా చెప్పుకొచ్చింది. ఆమె నటించిన గాయపడ్డ సింహం సినిమా ప్రమోషన్‌లో భాగంగా మీడియాతో మాట్లాడుతూ తన కెరీర్ పట్ల పూర్తి సంతృప్తితో లేనట్లుగా చెప్పింది. తనకు దక్కాల్సిన ఆఫర్లు దక్కడం లేదని కూడా ఆమె బాధ పడుతుంది. అందుకు కారణం తన మొదటి సినిమాలోని పాత్ర అని కూడా ఆమె అభిప్రాయం వ్యక్తం చేసింది.

సోషల్ మీడియాలో చిట్టి ని అభిమానించే వారు చాలా మంది ఉన్నారు. కానీ ఫరియాను హాట్ లుక్ లో చూసేందుకు మాత్రం ఇష్టపడటం లేదు. ప్రేక్షకులు మాత్రమే కాకుండా ఫిల్మ్ మేకర్స్ సైతం ఆమెను గ్లామర్ రోల్స్ లో చూపించేందుకు ఆసక్తి చూపడం లేదు. పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఆమె కూడా అందాల ఆరబోత చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. కానీ ఇండస్ట్రీలో తనను తాను నిరూపించుకునేందుకు గాను అన్ని పాత్రల్లో నటించాలని కోరుకుంటున్నట్లు ఆ ఇంటర్వ్యూలో చెప్పింది. అంతే కాకుండా గ్లామర్ పాత్రలు చేయడం ద్వారా

సెల్ఫీ ఫోజులతో ఆకట్టుకుంటున్న బుట్ట బొమ్మ!

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో బుట్ట బొమ్మగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న పూజా హెగ్డే గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతో అందరి దృష్టిని ఆకట్టుకొని ఊహించని పాపులారిటీ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ గత కొంతకాలంగా సరైన అవకాశాలు లేక వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేక ఒక్క హిట్ కోసం ఎదురుచూస్తోంది. ప్రస్తుతం హిందీలో, తమిళ్లో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె ఇటు ఇంస్టాగ్రామ్ వేదికగా కూడా అందాలు ఆరబోస్తూ మరింత ఫాలోయింగ్ పెంచుకునే పనిలో పడింది. అందులో భాగంగానే తాజాగా బ్లూ అవుట్ ఫిట్ లో సెల్ఫీ ఫోజులతో షేర్ చేసిన కొన్ని ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. మిడ్ నైట్ బ్లూ ఎంబ్రాయిడరీ లెహంగా ధరించిన ఈమె.. స్ట్రా ప్లేస్ బ్లౌజ్ ధరించి, డైమండ్ చౌకర్ తో.. సహజ సిద్ధమైన స్ట్రెయిట్ హెయిర్ తో తన అద్భుతమైన మేకోవర్ ను పూర్తి చేసింది. వ్యానిటీ మిర్రర్లో సెల్ఫీ ఫోజులతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి .ఇదిలా ఉండగా ఈమె హిందీలో హై జవానీతో ఇష్క్ హోనా హై అనే సినిమాలో నటిస్తోంది. జూన్ నెలలో ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో ఇటీవల ఈ సినిమా నుండి విడుదలైన వావ్ పాట ఇప్పటికే లక్షలాది వీక్షణలను దాటి అన్నిచోట్ల ట్రెండింగ్ లో నిలిచింది. బాలీవుడ్ లోనే కాకుండా ఇటు సౌత్ లో కూడా ఈ పాటకు విపరీతమైన రెస్పాన్స్ లభిస్తోంది. ఇందులో ఈమెతో పాటు మృణాల్ ఠాకూర్ కూడా హీరోయిన్గా నటిస్తోంది. ఒకవైపు సినిమాలలో నటిస్తూనే మరొకవైపు దిగ్గజ దివంగత నటుడు వినోద్ మెహ్రా కుమారుడైన నటుడు రోహన్ మెహ్రాతో డేటింగ్ చేస్తోందని పుకార్లు సోషల్ మీడియాను కుదిపేస్తున్నాయి. గత కొంతకాలంగా వీరిద్దరూ డేటింగ్ చేస్తున్నారని అయితే ఈ విషయాన్ని మాత్రం బహిరంగంగా ప్రకటించడం లేదని చెప్పవచ్చు. ఇకపోతే వీరు తమ బంధాన్ని అధికారికంగా ప్రకటించకపోయినా ఇద్దరు ముంబైలోనే కలిసి ఉండటం.. పైగా కలిసి వెకేషన్ లకు, పార్టీలకు వెళ్లడం చూసి నెటిజన్స్ వీరిద్దరు నిజంగానే డేటింగ్ లో ఉన్నారనే కామెంట్లు చేస్తున్నారు.

'పెద్ది' సినిమా అప్డేట్..

షూటింగ్ పూర్తయినట్లు తెలిపిన రత్నవేలు

మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న 'పెద్ది' సినిమా షూటింగ్ పూర్తయింది. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ చిత్రం చిత్రీకరణ ముగిసినట్లు సినిమాటోగ్రాఫర్ రత్నవేలు ప్రకటించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో రామ్ చరణ్ తో తనకున్న అనుబంధాన్ని పంచుకుంటూ ఓ భావోద్వేగ పోస్ట్ చేశారు. "పెద్ది సినిమా షూటింగ్ పూర్తయింది. ఈ సినిమా కోసం మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ తో కలిసి చేసిన ఈ ప్రయాణం ఎప్పటికీ మరువలేనిది. ఆయనతో కలిసి పనిచేయడం నిజంగా ఒక ప్రత్యేక అనుభవం" అని రత్నవేలు తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.రామ్ చరణ్ నటనను, వ్యక్తిత్వాన్ని ప్రశంసిస్తూ.. "తెరపై అద్భుతమైన నటనతో అదరగొట్టే ఆయన, తెర వెనుక ఒక గొప్ప స్నేహితుడు. మేమిద్దరం కలిసి సృష్టించుకున్న ఈ జ్ఞాపకాలకు ఎంతో కృతజ్ఞుడిని" అని రాసుకొచ్చారు. రత్నవేలు పోస్ట్ తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ప్రస్తుతం టాలీవుడ్లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'పెద్ది' ఒకటి కాగా, తాజా అప్డేట్ తో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. చిత్రీకరణ పూర్తికావడంతో త్వరలోనే పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగవంతం కానున్నాయి.

క్రమశిక్షణ లేదు.. ఒళ్లు బలిసి సినిమాలు తీస్తున్నారు: రవిబాబు

టాలీవుడ్ నటుడు, దర్శకుడు రవిబాబు తన తాజా చిత్రం 'రేజర్' విడుదల సందర్భంగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పరిశ్రమలో పెను సంచలనంగా మారాయి. మే 8న తన తండ్రి చలపతిరావు జయంతి సందర్భంగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్న తరుణంలో, ఆయన చేసిన విమర్శలు చర్చనీయాంశమయ్యాయి.

ప్రస్తుత సినిమా నిర్మాణ విధానంపై రవిబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డిజిటల్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇండస్ట్రీలో క్రమశిక్షణ కరవైందని ఆయన ఆరోపించారు. గతంలో ఫిల్మ్ (రీల్) మీద షూటింగ్ చేసేటప్పుడు ప్రతి అడుగు ఎంతో ఖరీదైనదని, అందుకే నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎంతో అంకితభావంతో పనిచేసేవారని రవిబాబు గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అంతా డిజిటల్ కావడంతో బాధ్యతారాహిత్యం పెరిగిందని ఆయన మండిపడ్డారు. "ఇప్పుడు చిప్ తీయడం, డేటా తుడిచేయడం సులభమైపోయింది. దీనివల్ల సమయానికి, డబ్బుకి విలువ లేకుండా పోయింది. సరైన ప్రొడక్షన్ ప్లానింగ్ ఉండటం లేదు. నిజం చెప్పాలంటే, ఇప్పుడు సినిమాలు తీసేవాళ్కు ఒళ్కు బలిసి తీస్తున్నారు" అని ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. రవిబాబు వాడిన 'ఒళ్కు బలిసి' అనే పదంపై సోషల్ మీడియాలో యుద్ధం మొదలైంది. నేటి తరం స్టార్ హీరోలను, టెక్నీషియన్లను ఉద్దేశించి ఇలాంటి పదజాలం వాడటం సరికాదని పలువురు నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'రేజర్' సినిమాను బహిష్కరించాలనే డిమాండ్లు కూడా వినిపిస్తున్నాయి.మరోవైపు, రవిబాబు వ్యాఖ్యల్లో వాస్తవం ఉందని కొందరు సమర్థిస్తున్నారు. విచ్చలవిడిగా బడ్జెట్ పెంచేస్తూ, క్రమశిక్షణ లేకుండా షూటింగ్‌లు చేయడం వల్ల నిర్మాతలు రోడ్డున పడుతున్నారని, ఆయన అన్నది పచ్చి నిజమని వారు వాదిస్తున్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com